# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 25, ఆగస్టు 2023 | 16 పేజీలు


అక్టోబర్ 1 నాటికి అర్హులైన ప్రతి ఒక్కరు

## ఓటరుగా నమోదు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ బి.గోపి**

**కరీంనగర్, ప్రభాతవార్త:** 1 అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ బి.గోపి ఓ ప్రకటనలో తెలిపారు. 1 అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.



2లో...

# రాజకీయ ఒత్తిళ్లతో అధికారులు సతమతం

2 లో..

ఆధిపత్య పోరుతో అధికారులు అవస్థలు

ప్రజాప్రతినిధుల మాట వినకపోతే అంతే

చెప్పింది వినడమా సెలవుపై వెళ్లడమా..?

ప్రతి పనిలో పర్సెంటేజ్ చెల్లిల్సిందే


సందిగ్ధంలో పలు శాఖల అధికారులు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం రాష్ట్రంలో అనేక సంక్షేపథకాలు ప్రవేశ పెట్టి అర్హులైన పేద ప్రజల దరి చేరాలని చూస్తుంది. కాని జగిత్యాల జిల్లాలో మాత్రం అధికారులకు ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయ లోపం, రాజకీయ ఒత్తిడిలతో, ప్రతి పనిలో పర్సెంటేజీలు ఇవ్వవలసిందే అనడంతో అధికారులు సతమతమవుతున్నారు. దీంతో జిల్లాలో అభివృద్ధి పనులు ముందుకు సాగడంతో కొంత అలస్యం అవుతుందని పలువురు అధికారులు వాపపోతున్నారు.

2లో...

# జిల్లాలో వీడని అసమ్మతి

2 లో..



వీస్తున్న కాంగ్రెస్ గాలి

త్రిముఖ పోటీకి సిద్ధమవుతున్న నాయకులు

పెద్దపల్లి జిల్లా ముఖ చిత్రం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాలోని మూడు నియోజక వర్గాలలో ఇద్దరు సిట్టింగ్ పెద్దపల్లి దాసరి మనోహర్ రెడ్డి, రామగుండం కోరుకంటి చందర్, మంథని పుట్ట మధూకర్‌కు బిఆర్ఎస్ పార్టీ టికెట్లు ఇచ్చింది.

దళిత బంధు లబ్ధి పొందిన వ్యాపారాలు

## రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలి

**జిల్లా కలెక్టర్ గోపి**

2వ పేజీలో...

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** దళిత బంధు ద్వారా లబ్ది పొందిన వ్యాపారస్తులు వారి వ్యాపారాలను వారి ప్రాంతానికే పరిమితం చేయకుండా జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ గోపి తెలిపారు. గురువారం హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, ఇల్లందకుంట మండలాలో దళిత బంధు లబ్ధి పొందిన యూనిట్లను జిల్లా కలెక్టర్ గోపి పరిశీలించారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

## ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా నోడల్ అధికారులు విధులు నిర్వహించాలి



# జిల్లాలో వీడని అసమ్మతి













**మొదటి పేజి తరువాయి..**

ఇందులో ఇప్పటికే పెద్దపల్లిలో టిడిపి మిత్ర పక్షంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై 45వేల పై చిలుకు ఓట్ల మెజారిటీతో గుజ్జుల రామక్రిష్ణా రెడ్డి గెలుపొందారు. అలాగే గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి కూడా నియోజక వర్గంలో కార్యకర్తలను సమీకరణాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. అయితే పెద్దపల్లి నియోజక వర్గంలో ఇక్కడి బలమైన సామాజిక వర్గంకు చెందిన మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరడం లాంటి పరిణామాలు కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూర్చే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. కాగా మరొక పార్టీ బహుజన సమాజ్ పార్టీ నుంచి కూడా మహిళా నేతగా మహిళల హక్కులు, సాధికారత అనే నినాదంతో దాసరి ఉష అనే మహిళ కూడా ప్రచారంలోకి దిగారు. ఆకాశంలో సగభాగం అంటున్న ఈ రోజుల్లో మరి దాసరి ఉష మహిళలను ఏ మేరకు ప్రభావితం చేస్తుందో అని కూడా పలువురు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మరో అవకాశం కోసం ప్రజల్లోకి వస్తున్నారు. అయితే ఎమ్మెల్యేపై అవినీతి అక్రమాలు అనే ఆరోపణల కంటే అధికంగా కార్యకర్తలను సమీకరించడంలోనే కార్యకర్తలు మనస్థాపం చెందినట్లుగా చెప్పుకుంటున్నారు. ఇక మంథని నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గెలుపు ఖాయం అని ఇప్పటికే ప్రచారం జరుగుతున్నట్లు చెప్పుకుంటున్నారు. ఇక పాత ప్రత్యర్థులు మధ్యనే మళ్లీ పోరాటం చాలా ఉత్కంఠ భరితంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ సారి భాజాపా నుంచి చిరకాల వాంఛగా చందుపట్ల సునీల్ రెడ్డి కూడా పోరాటానికి సిద్ధం అవుతున్నారు. మంథనిలో కూడా ఈ సారి త్రిముఖ పోటీ ఉంటుందని భావిస్తున్నారు. అలాగే రామగుండం నుంచి ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు పోటీగా ఇద్దరు అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ సారి ముందంజలో ఉండే అవకాశాలు ఉన్నాయి. ఇక భాజాపా పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే సొమారపు సత్యనారాయణ పోటీ పడుతున్నారు. రామగుండంలో కూడా త్రిముఖ పోటీ ఉంటుందని భావిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, పెద్దపల్లి జిల్లాలో సింగరేణి కాలరీస్ సంస్థకు చెందిన కార్మికుల ఓట్లు నేతల తలరాతలు రాస్తారు. జిల్లాలో పెద్దపల్లి, రామగుండం, మంథని మూడు నియోజక వర్గాలు ఉన్నాయి. ఈ మూడు నియోజక వర్గాలు కూడా జనరల్ క్యాటగిరిగా ప్రకటించడం గమనార్హం. ఉమ్మడి జిల్లాగా ఉన్న కాలంలో మంథని, పెద్దపల్లి నియోజక వర్గాలలో కాంగ్రెస్ పార్టీకి పెట్టని కోటలుగా ఉండేవి. ఈసారి జరిగే ఎన్నికలు అత్యంత ఆసక్తికరంగా ఉంటుందని పలువురు భావిస్తున్నారు.

## అక్టోబర్ I నాటికి అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**మొదటి పేజి తురువాయి..**

జిల్లాలో ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు ఆగస్టు 21న జారీ చేసిన ముసాయిదా ఓటరు జాబితాపై అక్షేపణలు, అభ్యంతరాలు తీసుకోవడం, ఆగస్టు 26, 27, సెప్టెంబర్ 2, 3వ తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ డేలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ బి.గోపి తెలిపారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు చెందిన ముసాయిదా ఓటరు జాబితాను జారీ చేయడం జరిగిందని, జాబితాలో తప్పొప్పుల సవరణ, పేర్లపై ఆక్షేపణలు, అభ్యంతరాలను తెలపడానికి ఆగస్టు 21 నుండి సెప్టెంబర్ 19 వరకు గడువు ఇవ్వడం జరిగిందని, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలు, జర్నలిస్టులు, జ్యుడీషరి, ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్యమైన వ్యక్తుల వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా బిఎల్ఓ సూపర్‌వైజర్లు పరిశీలించి ధృవీకరించి, ధృవీకరణను సమర్పించాలన్నారు. ఈఆర్ఓలు కనీస 10 పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వివరాను ధృవీకరించుకొని జిల్లా ఎన్నికల అధికారిని ధృవీకరణ పత్రాన్ని అందజేయాల్సి ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రంల పరిధిలోని విఐపిల వివరాలు జాబితా నుండి తొలగిపోకుండా సరిచూసుకొని ఈఆర్ఓలు నిర్ధారించుకోవాలని తెలిపారు.



## రాజకీయ ఓత్తిల్లతో అధికారులు సతమతం

**మొదటి పేజి తురువాయి..**

జగిత్యాల జిల్లాలో టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి ప్రధాన పార్టీల నాయకులు అయా ప్రాంతాలలో వారి వారి ప్రాభాల్యం తగ్గకుండా ఒకరికంటే ఒకరు ఎత్తుకు పైఎత్తులు వేసుకుంటు ముందుకు సాగుతున్నారు. మూడు ప్రాధాన పార్టీల నాయకులు త్వరలో అసెంబ్లీ, పార్లమెంట్, మున్సిపల్, స్థానిక సంస్థలు అదితర ఎన్నికలను దృష్టిలో పెట్టుకోని ఇప్పటినుండే పావులు కదుపుతున్నారు. అంతేకాకుండా ఎన్నిలు ఎవైన గతంలో కంటే ఇప్పటి ఎన్నికలు ఎంతో కర్చుతో కుడుకున్న విషయం అందరికి తెలిసిందే. అందులో భాగంగానే వార్డు మెంబర్ నుండి మోదలు కోని ఉన్నత స్థాయి ప్రజాప్రతినిధి వరకు పావులు కదుపుతు ఓటర్ల మెప్పు పొందడానికి తహాతహ లాడుతున్నారు. దీంతో ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందే ఇప్పటినుండే ఎన్నికలు వచ్చినట్లే పోటీలు పడుతూ నియోజక వర్గాలలో, పట్టణాలలో , గ్రామాలలో ఏ చిన్న శుభాకార్యమైన, ఎవరైన మృతి చెందిన, అనారోగ్యంగా ఉన్న, మంచికి చెడుకు పోటిలు పడుతూ పార్టీలకు అతితంగా ఒకరి కంటే ఒకరు మందుగా దూసుకుపోతూ ఓటర్లను అకట్టుకుని మచ్చిక చేసుకోనే ఎవరి ప్రయాత్నాలలో వారు ముందంజలో ఉన్నారు. అంతేకాకుండా జిల్లాలో అభివృద్ధిపనులు, నిర్మాణాలు, రోడ్ల నిర్మాణాలు, అలస్యమై, నాన్యత పాటించక పోయిన, పనులు నిలిచిపోయిన సంబందిత అధికారులకు పిర్యాదులు చేయడం అయా పనులు ప్రారంభం అయ్యేదాక కృషి చేసి ప్రజలతో మెప్పు పొందుతున్నారు. అలాగే గతంలో ఉన్న పర్టీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు అభివృద్ధి చేయలేదని విమర్శలు చేయడం ప్రజల మెప్పుకోసం ఒకరిపై ఒకరు చేప్పు కోవడానకి కుస్థీలు పడుతున్నారు. అలాగే ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలలో కొందరు ప్రజాప్రతినిధిలు, నాయకులు అనర్హులకు అందజేస్తున్నట్లు, అంతేకాకుండా అర్‌డిఓ, తహాశీల్దారు తదితర కార్యాలయాల్లో, భూ సంభందించిన, దృపత్రాలు, స్థానచలనం, నూతన ఉద్యోగాల నియమాకాలు, టెండర్లు, తదితర అనేక పనులు అధికార పార్టీ ప్రజాప్రతినిదులు కనుసన్నల్లలోనే నడుస్తున్నట్లు వారు చెప్పిందే అధికారులు విని పనులు, ఉద్యోగా నియమాకాలు చేస్తున్నారని అందులో ఎంవరికి అందే పర్సేంటేజిలు వారికి అందుతున్నాయని పలువురు అరోపిస్తున్నారు. ఇట్టి విషయమై సంభందిత ఉన్నత అధికారులకు పిర్యాదు చేసి విషం చెప్పినప్పటికి ప్రజాప్రతినిదుల ఒత్తిల్లతో అధికారలు ఎమి చేయాలో తెలియక సతమత మవుతున్నారు. అంతే కాకుండా కోన్ని శాఖల అధికారులు అయా ప్రజాప్రతి నిదుల నుండి వచ్చే ఒత్తిడిలను తట్టుకోలేక వారు చెప్పింది చేస్తే ఎక్కడైన ఇరుక్కపోయి ఉద్యోగానకి ఇబ్బంది వస్తుందేమోనని, చేయక పోతే మాట పడాల్సి వస్తుందేమోనని, లేదా బదిలి తప్పదని సతమత పడుతున్నాట్లు సమాచారం. కొందరు ప్రజాప్రతినిదులు మేము చెప్పిన పని చేయకపోతే పైనుండి ఒత్తిడి తేస్తామని ఘటుగానే దబాయిస్తున్నట్లు పలువురు అరోపిస్తున్నారు. ఇక పట్టణంలోని జగిత్యాల మున్సిపాల్టికి కమీషనర్లు వచ్చి రాగానే సమస్యల వలయంలోకి దించి అయా పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు మున్సిపల్‌లోని ప్రతి పనిలో ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. దీంతో కొద్ది నెలలోనే అనేక మంది కమీషనర్లు మారుతున్న విషయం తేలిసిందే. అంతేకాకుండా కొన్ని నెలలు మున్సిపల్ కమీషనర్ గా పని చేసి కొన్ని పైల్స్‌పై సంతకాలు పెట్టి అనుమతులు ఇచ్చిన విషయం అందరికి తెలిసిందే. ప్రజా ప్రతినిధుల ఒత్తిడితోనే అధికారులు పనులు చేయక తప్పడం లేదని అధికారులే పేర్కొంటున్నారు. ఏది ఎమైనప్పటికి ప్రదాన పార్టీల ప్రజాప్రతినిదులు, నాయకులు వారి వారి స్వలాబం కోరకు అధికారులను తప్పుడు పనులు చేయడానికి ఒత్తిడి తెవడం సరికాదని పలువు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందాలన్న, అభివృద్ధిపనులు త్వరతగతిన జరుగాలన్నా, అధికారులపై ప్రజాప్రతినిదుల ఒత్తిల్లు, అదిపత్య పోరు తగ్గాలని, అధికారులను తప్పుడు పనులు చేయడానికి ప్రజాప్రతినిదులు ప్రోత్సహించ వద్దని, అధికారులు, ప్రజాప్రతినిధలు సమన్వయంతో ఉంటే ప్రభుత్వ సంక్షే పథకాలు ప్రజల దరి చేడమే కాకుండా, అభివృద్ధి పనులు త్వరగా పూర్తిఅయి జిల్లా ఎంతగానో అభివృద్ధి చెంది ముందంజలో ఉంటుందని పలువురు కోరుతున్నారు.

## ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా నోడల్ అధికారులు విధులు నిర్వహించాలి

మొదటి పేజి తురువాయి..



**సిరిసిల్ల బ్యూరో, ఆగస్ట్ 24, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో నోడల్ అధికారులు తమ విధుల పట్ల పూర్తి అవగాహక కలిగి సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం ఐడిఓసిలోని తన చాంబర్‌లో నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశమై వారి విధుల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు 17 అంశాలపై నోడల్ అధికారుల నియామకం చేపట్టినట్లు తెలిపారు. మానవ వనరుల నిర్వహణ, శిక్షణ, రవాణా, సైబర్ భద్రత, స్వీప్, జిల్లా భద్రత ప్రణాళిక, ఈవిఎం, మోడల్ కోడ్ కండక్ట్, ఖర్చు పర్యవేక్షణ, బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్, మీడియా సర్టిఫికేట్ అండ్ మానిటరింగ్ కమిటి, స్వీప్, ఎలక్టోరల్ రోల్స్, ఓటర్ హెల్ప్‌లైన్, ఎన్నికల పరిశీలకులు విషయమై నోడల్ అధికారుల నియామకం చేసినట్లు తెలిపారు. వివిద అంశాలకు సంబందించిన నియామకం చేసిన నోడల్ అదికారులు తమకు అప్పగించిన భాద్యతలకు సంబందించిన అన్ని విదాలుగా సర్వసన్నద్ధం కావాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సరిపోను సిబ్బందిని సమకూర్చుకోవాలని శిక్షణకు ప్రదేశం ఎంపిక చేయాలని, ప్రోజెక్టర్, ఈవిఎం, కావాల్సిన సదుపాయాల కల్పన చేయలన్నారు. ఈవిఎం, అధికారులు, పర్యవేక్షణ బృందాల రవాణాకు కావాల్సిన వాహనాలు సిద్దం చేసుకోవాలన్నారు. స్వీప్ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలని, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్, సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రత గురించి పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. వివిద రకాలుగా జిల్లా యంత్రాగానికి వచ్చే ఎన్నికల ఫిర్యాదులను వేగంగా, క్వాలిటీ పరిష్కారం చూపేలా సిద్ధం కావాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్‌డిఓ ఆనంద్ కుమార్, నోడల్ అధికారులుగా నియామకమైన భూ సేకరణ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ గంగయ్య, మున్సిపల్ కమిషనర్ అయాజ్, ఎస్సీ కార్పోరేషన్ ఈడి వినోద్, సిపిఓ శ్రీనివాస చారి, డిపిఆర్ఓ మామిండ్ల దశరథం, జిల్లా వ్యవసాయ అధికారి బాస్కర్, ఈడిఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### దళిత బంధు లబ్ది పొందిన వ్యాపారాలను

## రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలి

**మొదటి పేజి తురువాయి..**

గురువారం హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, ఇల్లందకుంట మండలాలో దళితబంధు లబ్ది పొందిన యూనిట్లను జిల్లా కలెక్టర్ గోపి పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం పైలేట్ ప్రాజెక్టుగా తీసుకున్న దళిత బంధు ద్వారా లబ్దిదారులు మార్కెట్‌కు అనుగుణంగా వారి వ్యాపార అభివృద్ధికి అవసరమైన మార్పులను చేపట్టాలని, వ్యాపారాన్ని విస్తరింపజేయడంలో మరికొంత మందితో అనుసంధానం కావాలని సూచించారు. జూట్ బ్యాగులను, ప్రోత్సాహించేలా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా హుజురాబాద్ నియోజకవర్గంలోని దుకాణాల యజమానులతో సమావేశాలను ఏర్పాటు చేయాలని ఆర్డివో రాజును కలెక్టర్ గోపి ఆధేశించారు. బృందంగా ఏర్పడి నిర్వహించే వ్యాపార కార్యకలాపాలు సజావుగా జరిగేలా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. లబ్దిదారులు దళితబంధు పథకాన్ని ప్రారంభించడానికి పూర్వం, ప్రారంభించిన తర్వాత కలిగిన మార్పులు, యూనిట్‌ల ఏర్పాటు, పెట్టుబడి, వచ్చే లాభం, ముడిసరుకు కొనుగోలు వంటి అంశాలను కలెక్టర్ గోపి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు జమ్మికుంట పట్టణానికి మొదటిసారిగా వచ్చినందున కలెక్టర్ గోపికి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో రాజు, మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, కమీషనర్లు సమ్మయ్య, శ్రీనివాస్, ఎంపిడివోలు జయశ్రీ, కల్పన, వెంకటేశ్వర్లు, తహసిల్దార్లు రజని, రాణి, ఎస్సి కార్పోరేషన్ అధికారులు సురేష్, నాగార్జునలతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



# ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే నేరవేర్చాలి

**. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్‌రావు**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను నేరవేర్చాలని డిమాండ్ చేస్తూగురువారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో బిజెపి శ్రేణులు మంత్రి గంగుల కమాలాకర్ ఇంటి ముట్టడికి వెళ్తున్న సమయంలో బిజెపి నేతలను స్థానిక పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్బంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, బిజెపి నాయకులు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, నిరుద్యోగ భృతి, రేషన్‌కార్డులు, వివిధ రకాల పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. ఎన్నికల హామీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలను తక్షణమే కేసిఆర్ సర్కార్ నెరవేర్చాలని, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అనేక ప్రకటనలు చేస్తున్నారని, గతంలో ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా ఇస్తున్న హామీలను మోసపు మాటలు ప్రజలు నమ్మడానికి సిద్దంగా లేరని, రాబోయే కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని సంపత్‌రావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విజేందర్‌రెడ్డి, ఎన్ సుమన్, నేరేళ్ల మహేందర్‌గైడ్, మండల సాయిబాబా, కర్ణాకర్, జీడి మల్లేష్, విజయ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నోటిఫికేషన్ రద్దు చేసి రెగ్యులరైజ్ చేయాలి

**జీవో కాపీలను ధ్వంసం చేసి ఎఎన్ఎంల నిరసన**

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



గత 16 ఏండ్లుగా చాలిచాలని జీతాలతో కాలం వెళ్లదీస్తూ కష్టకాలంలోనూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న మహిళా ఎఎన్ఎంలను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయకపోవడం బాధాకరమని ఏఐటియుటిసి అనుబంధ తెలంగాణ ఎఎన్ఎంల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ అన్నారు. సర్వీసును క్రమబద్దీకరించాలనే డిమాండ్‌తో గత 9 రోజులుగా జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ఎదుట సమ్మె చేస్తూ వివిధ రీతుల్లో ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తున్నారు. గురువారం గాండ్ల మధురిమ ఆధ్వర్యంలో ఎఎన్ఎంలు గత నెలలో నోటిఫికేషన్ జారీచేసిన ప్రభుత్వ ఉత్తర్వుల కాపీ లను ధ్వంసం చేస్తూ అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్బంగా మధురిమ మాట్లాడుతూ ఆర్టీసి, విఆర్ఏ, పంచాయతీ కార్యదర్శులు, కాం ట్రాక్టు లెక్చరర్లను రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసిందని, మరి మమ్మల్ని ఎందుకు విస్మరించిందో అర్దం కావడం లేదన్నారు. ఈ కార్య క్రమంలో సుప్రియ, నీరజ, శైలజ, శిరీష, శారద, జమున, జయప్రద, చిలుకమ్మ, విజయలక్ష్మి, మహేశ్వరి, సుజాత, సరోజ, సుగుణ, ఊర్మిల, సమత, రాధ, సౌజన్య, పుష్ప, స్వరూప, సుమలత, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశం బైకాట్

- **అధికారుల గైర్హాజరుతో వాయిదా**
- **కలెక్టర్ వస్తే ఎంపిపికి సమాచారం అందిచరా?**
- **దళిత ఎంపిపి అని నాపై ఇంత చిన్నచూపా?**
- **గృహలక్ష్మీ దరఖాస్తు దారుల నుండి ఇంటిపన్నును ఎందుకు వసూలు చేస్తున్నారు?**
- **ఇలా చేస్తే ఎలక్షన్ టైంలో మేం ఏమని ప్రజలని ఓట్లు అడగాలి?**

ప్రభాతవార్త, ఇల్లందకుంట:



ఇల్లందకుంట మండలంలో గురువారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపిపి సరిగొమ్ముల పావని బైకాట్ చేశారు. ఒక మండల ప్రజా పరిషత్ ప్రతినిధిగా బాధ్యతగా నిర్వహించే సర్వసభ్య సమావేశానికి అధికారులు గైర్హాజరు కావడంతో మనస్తాపం చెంది వాయిదా వేశారు. కోరం అంతా ఆఫీస్‌లో ఉండగా ఇన్‌చార్జ్ ఎంపిడీవో వెంకటేశ్వర్లు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వెళ్లిపోవడాన్ని తప్పుపట్టారు. అలాగే ప్రజల సమస్యలపై చర్చించాల్సిన సర్వసభ్య సమావేశానికి సంబంధిత అధికారులు రాకుండా వారి అసిస్టెంట్‌లను పంపించడం ఏంటని ప్రశ్నించారు? కొంత మంది అధికారులు గైర్హాజరు కావడంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇదే విషయమై ఇన్‌చార్జ్ ఎంపిడీవోను వివరణ కోరగా తాను అందరి అధికారులకు సమాచారం ఇచ్చానని, కాని వారు ఎందుకు రాలేదో నాకు తెలియదన్నారు. ఇలా ఎన్నో సార్లు జరిగాయి అని, మరి వారిపై ఇప్పటి వరకు ఎవరి మీదనైనా శాఖా పరమైన చర్యలు తీసుకున్నారా అని ఎంపిపి నిలదీశారు. అలాగే కలెక్టర్ మండలానికి వస్తే తనకు కనీస సమాచారం అందించరా? దళిత ఎంపిపి అని నాపై ఇంత చిన్న చూపా అని ఆవేదనను వ్యక్తం చేశారు. అలాగే గృహలక్ష్మీ విషయంలో దరఖాస్తు దారుల నుండి ఇంటిపన్నును ఎందుకు వసూలు చేస్తున్నారో అర్థం కావడం లేదని, ఇలా చేస్తే రేపు మేము ఎలా ప్రజలలోకి వెళ్ళి ఓట్లు అడగాలి? ప్రభుత్వంపై ప్రజలలో విశ్వాసం పోదా అని ప్రశ్నించారు? ఎంతో హుందాగా ప్రజల సమస్యలపై జవాబీదారుగా జరగాల్సిన సర్వసభ్య సమావేశంపై అధికారులు ఇంత నిర్లక్ష్యంగా ఉండడం బాధ్యతా రాహిత్యమని అన్నారు. వీరిపై శాఖాపరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటామని, త్వరలో పూర్తి కోరంతో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తామని అన్నారు.

# ఇబ్రహీంపట్నం మండలంలో గడపగడపకు బిజెపి కార్యక్రమం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యుడు సురభి నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో కోరుట్ల కన్వీనర్ సుఖేందర్‌గౌడ్, ఇబ్రహీంపట్నం మండలాధ్యక్షుడు జకరయ్యలు గురువారం గడపగడపకు బిజెపి కార్యక్రమంను జెండా ఊపి ప్రారంభించారు. ఈ మేరకు సురభి నవీన్‌కుమార్ మాట్లాడుతూ కోరుట ్ల నియోజకవర్గంలో జరిగే ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం బిజెపి ప్రతి కార్యకర్తలు వంద రోజులు కష్టపడాలని ప్రధాని మోడీ 9సం.ల పాలనలో సాధించిన విజయాలను క్షుణ్ణంగా వివరించాలని కోరారు. కోరుట్ల ఎమ్మెల్యేగా గత 15సం.లుగా పాలించిన విద్యాసాగర్‌రావు ఎక్కడ అభివృద్ధి చేసింది లేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. బిజెపి శ్రేణులు గడపగడపకు తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని నిరుపేదలకు బిజెపి భరోసా ఉంటుందని తెలిపాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అన్ని మండలాల అధ్యక్షుడు, యువ మోర్చా, మహిళ మోర్చా, సర్పంచ్‌లు, రాష్ట్ర, జిల్లా, కుల సంఘ సభ్యులు, ఇబ్రహీంపట్నం మండల బిజెపి నాయకులు దగ్గుల ఆశోక్‌కుమార్, రాజేష్, మధు, లక్ష్మణ్, శ్రీకాంత్, బిజెపి, బిజెవైఎం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు



# వ్యక్తికి జైలు శిక్ష

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన నీరటి కరుణాకర్ నాటు సారాయి తయారు చేస్తూ మంథని ఎక్సైజ్ అధికారులకు పట్టుబడగా, అతనిని ముత్తారం మండల తహశీల్దార్ ముందు హాజరు పరచగా ఒక సంవత్సరం పాటు బైండోవర్ చేయగా, మరల నాటు సారాయి తయారు చేస్తూ మంథని ఎక్సైజ్ అధికారులకు పట్టుబడగా తహశీల్దార్ ముందు మళ్లీ హాజరు పరచగా అతనికి జైలు శిక్ష విధించారు. దీంతో గురువారం అతన్ని అరెస్ట్ చేసి కరీంనగర్ జైలుకు రిమాండ్‌కు తరలించినట్లు మంథని ఎక్సైజ్ సిఐ జి.గురవయ్య తెలిపారు. నాటు సారాయి తయారు చేసి, అమ్మినా, సరఫరా చేసిన కఠిన చర్యలుంటాయని, అవసరం అయితే పిడి యాక్ట్‌లు సైతం నమోదు చేస్తామని హెచ్చరించారు.

# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని పట్టుకున్న పోలీసులు



పాలకుర్తి, ప్రభాతవార్త.

గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని బసంతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. బసంతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బసంతనగర్ ఫ్యాక్టరీ గేట్ బస్ స్టాఫ్ వద్ద కరీంనగర్ వైపు నుంచి వస్తున్న బస్సును నమ్మదిగిన సమాచారం మేరకు ఆపి, అనుమానస్పదంగా ఉన్న యైటింక్లయిన్‌కాలనీ అల్లూరు గ్రామానికి చెందిన బాదె వినయ్ కుమార్ అనే వ్యక్తిని తనిఖీ చేయగా, అతని వద్ద ఉన్న బ్యాగులో 6.400 కిలోల డ్రై గంజాయి లభ్యమైనట్లు తెలిపారు. తాగుడు బానిసై, డబ్బు సంపాదించాలని అక్రమ మార్గంలో పయనిస్తూ గంజాయి అమ్మకాలు జరుపుతున్నట్లుగా విచారణలో వెల్లడైనట్లు తెలిపారు. పట్టుకున్న నిందితున్ని, స్వాధీనం చేసుకున్న గంజాయిని తదుపరి విచారణ కోసం బసంతనగర్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు వారు తెలిపారు.

# విజిలెన్స్ వారోత్సవాల గోడ ప్రతి విడుదల

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



విజిలెన్స్ విభాగం వారి విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు 2023 సందర్భంగా 3 నెలల ప్రచార కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతిని సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో జిఎం ఎల్వి.సూర్య నారాయణ గురువారం విడుదల చేశారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు 2023 సందర్భంగా 3 నెలల ప్రచార కార్యక్రమాలు 16.08.2023 నుంచి 15.11.2023 వరకు ప్రజా ప్రయోజనాల వెల్లడి, సమాచారం ఇచ్చే వారి రక్షణ పబ్లిక్ ఇంటరెస్ట్ డిస్కోజర్, ఇన్ఫార్మర్ రిజల్యూషన్ రక్షణ 2004 ప్రజా ప్రయోజనాల వెల్లడి, సమాచారం ఇచ్చే వారి రక్షణ అనేది భారత ప్రభుత్వ తీర్మాణమని, ఫిర్యాదు దారు పేరు గుర్తింపు గోప్యంగా ఉంచడం, ఫిర్యాదులను ఎలా నమోదు చేయాలి, రహస్యంగా ఎలా ఉంచబడుతుంద అనే అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డిప్యూటీ మెనేజర్ క్వాలిటీ వెంకట మోహన్, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ సత్యనారాయణ తదితరులున్నారు.

# నియోజకవర్గంలోని అన్ని వర్గాల అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం

### ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

కోరుట్ల, ప్రభాతవార్త

కోరుట్ల నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తున్న కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్‌లు అన్నారు. పట్టణంలోని పలు సంఘాలకు రూ 26లక్షల ప్రొసిడింగ్ లెటర్స్‌ను గురువారం అందజేశారు. పట్టణంలోని అయ్యప్పగుట్టలో గల ఈద్గా మసీద్ అభివృద్ధి కొరకు రూ. 5లక్షలు, పట్టణంలోని 20 వార్డు బేడ బుడగ జంగం మినీ ఫంక్షన్ హాల్ కొరకు రూ. 10లక్షలు, కల్లూర్ గ్రామంలోని బ్రహ్మకుమారీస్ భవన అభివృద్ధి కొరకు రూ. 5లక్షలు, శ్రీరామ మున్నూరు కాపు సంఘానికి రూ. 3లక్షలు, బాలాజీ మున్నూరు కాపు సంఘానికి రూ. 3లక్షల ప్రొసిడింగ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షుడు అన ్నం అనీల్, దారిశెట్టి రాజేష్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, ఎంపీపీ తోట నారాయణలతో పాటూ సర్పంచ్‌లు,



ఎంపీటీసీలు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కుల సంఘాల సభ్యులు, ఈద్గా నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాయి జీనియస్ హైస్కూల్‌లో చంద్రయాన్-3 విజయోత్సవ ర్యాలీ

కోరుట్ల, ప్రభాతవార్త



ఈ నెల 23న చంద్రయాన్-3 విజయవంతంగా చం ద్రుని దక్షిణ ధృవంపై ప్రపంచ దేశాలలో మొదటిసారి అడుగిడిన సందర్భంగా ఇస్రో శాస్త్రవేత్తలను అభినందిస్తూ పట్టణంలోని భీమునిదుబ్బలో గల సాయి జీనియస్ హైస్కూల్‌లో విద్యార్థులు కొత్త మున్సిపల్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, అంబేడ్కర్ చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి సంబురాలు జరుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ చంద్రయాన్ విజయం పట్ల సంతోషం ఉందని, శాస్త్రవేత్తలను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో విద్యార్థులు గొప్ప సైంటిస్టులుగా ఎదగాలన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు మరిన్ని నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలన్నారు. అనంతరం

పాఠశాల ఉపాధ్యాయుడు లక్ష్మీరాజం చంద్రయాన్-3 విశిష్టతలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చౌకి సుధ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### కేరళ హైస్కూల్‌లో...

చంద్రయాన్-3 విజయవంతం పట్ల పట్టణంలోని కేరళ హైస్కూల్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ముందు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అగ్రదేశాలకు కూడా సాధ్యంకానీ అద్భుతాన్ని భారత్ ఆవిష్కరించిందని, చం ద్రుని దక్షిణ ధృవంపై కాలుపెట్టిన తొలిదేశంగా భారత్ ఘనత సాధించిందన్నారు.



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో పంపిన విక్రమ్ ల్యాండర్ చందమామను ముద్దాడిన క్షణం కోసం ఆతృతగా చూశామని, చంద్రయాన్ విజయం సాధించడంతో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ ఎమె ్మల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్, పెద్దాపూర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, పాఠశాల ప్రిన్సిపాల్ సెలీనా వర్గాస్, ప్రిన్సిపాల్ సెలీనా బారీ, పీఆర్భియం, అరుణోదయ కళాశాల, మాస్ట్రో కళాశాల ప్రిన్సిపాల్స్ పోతని ప్రవీణ్, నవీన్, ఆకుల రాజేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలి

కోరుట్ల, ప్రభాతవార్త



రాష్ట్రంలో అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి బోయినిపల్లి ప్రసాద్‌రావు అన్నారు. పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతలు, బదిలీలు చేపట్టడంతో పాటూ నూతన పీఆర్ ్సి కమిటీని వేయాలన్నారు. 317జీఓ బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండలాధ్యక్ష, కార్యదర్శులు గాడిపెల్లి అంజయ్య, దాసరి రమేష్, అందె శివప్రసాద్, శ్రీమన్నారాయణ, పిస్క రమేష్, కిషన్, విష్ణు, నాగరాజు, మోహన్, శంకరయ్య, అశోక్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

తిమ్మాపూర్, ప్రభాతవార్త

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ వద్ద రాజీవ్ రహాదారిపై గురువారం జరిగిన రొడ్డు ప్రమాదంలో ఇవాద్దరు గాయపడ్డారు.స్దానికులు తెలిపిన సమాచారం. ప్రకారం బెజ్జంకి మండలం లక్ష్మీపూర్‌కు చెందిన లక్ష్మారెడ్డి అదే మండలం దేవక్కపల్లి కి చెందిన శ్రీనివాస్‌రెడ్డి తిమ్మాపూర్ నుంచి కరీంనగర్ వైపు వెళ్లుతున్నారు.ఈ క్రమంలో ఒక బైక్‌ను మరో బైక్ ఢీకొట్టాయి,ఇద్దరు రాజీవ్ రహాదారిపై పడి తీవ్రంగా గాయపడ్డారు.ఇందులో లక్ష్మారెడ్డి వాహనం పక్కనున్న కల్వర్టులో పడిపోయింది.దీంతోలక్ష్మారెడ్డికి ఘోర ప్రమాదం తప్పింది.ఘటనపై తమకు ఇంతవరకు ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

# ముందస్తు రక్షబంధన్ వేడుకలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని కల్లూర్ గ్రామంలో గల విశ్వ కళ్యాణ భవన్‌లో బ్రహ్మ కుమారీస్ సేవాకేంద్రంలో ముందస్తు రక్షబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాజయోగం,ధాన్యం,వ్యక్తి యొక్క వికాసం, ఆధ్యాత్మికతను వివరించారు.ముఖ్య అతిధిగా హాజరైనా కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు బ్రహ్మ కుమారీస్ భవన నిర్మాణా పనులకు 5లక్షల రూపాయాల ప్రొసీడింగ్ ప్రతాం అందజేశారు. ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజవర్గ బిఅర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్, ఎంపీపీ తోట నారాయణ,జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, రైతు సమన్వమ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్,పట్టణ అధ్యక్షుడు అన్నం అనీల్,మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పావన్,సర్పంచ్ వనతడుపుల అంజయ్య,ఉపసర్పంచ్ సంకే రాకేష్,ఎంపీటీసీ చిట్నేనిలత రమేష్, బికె రాజేశ్వరీ, బ్రహ్మ కుమారీస్ పరివారం ,తదితరులు పాల్గొన్నారు.

# ఈషాగ్రామోత్సవం విజయవంతం చేయాలి

మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 24 :

ఈషాగ్రామోత్సవం విజయవంతం చేయాలని ఈషా వాలంటరీ జీవి.మమత పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ప్రభుత్వ హైస్కూల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 26,27తేదీలలో ఈషా గ్రామోత్సవంలో భాగంగా పురుషులకు వాలీబాల్, మహిళలకు త్రోబాల్‌తో పాటు క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజల్లో దాగిఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడా గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు తెపారు. మండల కేంద్రంలో నిర్వహించనున్న క్రీడలలో గ్రామాల ప్రజలు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటర్లు శ్రావణ్, దినేష్, నాగరాజు, సుశాంత్, మధు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## శ్రీఆంజనేయ స్వామి హుండీ ఆదాయం రూ. 1లక్ష 42వేలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని బస్టాండ్ రోడ్‌లోని శ్రీఆంజనేయస్వామి ఆలయంలో దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ ఇన్స్‌పెక్టర్ ఆర్.రవికిషన్ ఆధ్వర్యంలో హుండీలు లెక్కించారు. ఈ లెక్కింపులో ఆలయానికి రూ. 1లక్ష 42వేల 521లు ఆదాయం సమకూరింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణ అధికారి ఎం.విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పి.నర్సయ్య, మాజీ చైర్మెన్ గుంటుక జ్ఞానేశ్వర్, మాజీ ధర్మకర్తలు రాజయ్య, హరీష్, అర్చకులు శ్యాంసుందర్, దేవాదాయ శాఖ సిబ ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## 4గుంటల భూమి అప్పగింత

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని భూషణ్‌రావుపేట్ గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం తన తల్లి లోక గంగవ్వ జ్ఞాపకార్థం 4గుంటల భూమిని విరాళంగా ఇచ్చినట్లు రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూషణ్‌రావుపేట్ గ్రామ పంచాయితీ కార్యాలయ నిర్మాణం కోసం సర్వే నెంబర్ 14లోని 4గుంటల భూమిని గ్రామ సర్పంచ్, పెద్ద మనుషులు, అధికారుల సమక్షంలో విరాళం అందించానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూన సులోచన శ్రీనివాస్, జడ్పీటీసీ నాగం భూమయ్య, డీఎల్‌పీఓ, ఎంపీడీఓ జనార్ధన్, ఆర్ఐ నగేష్, పీఆర్ ఏఈ ఆదిత్య, కార్యదర్శి నాగేశ్వర్‌రావు, కల్లెడ శంకర్, నల్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు హోటల్స్‌కు జరిమానాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



వర్షాకాలం అంటువ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్ ఆదేశాల మేరకు సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్ పలు హోటల్స్‌ను తనిఖీ చేశారు. పలు హోటల్స్‌లో తనిఖీలు చేపట్టగా, అపరిశుభ్రంగా ఉన్న హోటల్ యాజమానులకు జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట ఎన్‌ఎచ్‌ఎం ఉద్యోగుల ఆందోళన

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



నేషనల్ హెల్త్ మిషన్‌లో చాలి చాలని వేతనాలతో పనిచేస్తున్నామని తమ ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేయాలని నేషనల్ హెల్త్ మిషన్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. గురువారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టిన అనంతరం కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎచ్ఎంఎల సంఘం జిల్లా అధ్యక్షురాలు సింగం మాధురి మాట్లాడుతూ 20ఏండ్లుగా నేషనల్ హెల్త్ మిషన్ పథకంలో ఉద్యోగులుగా పనిచేస్తున్నామన్నారు. చాలిచాలని వేతనాలతో జీవితాన్ని కొనసాగిస్తున్నామని కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలకు తెగించి ప్రజారోగ్య పరిరక్షణ కోసం పాటుపడ్డామన్నారు. తమ ఉద్యోగాల పర్మినెంటుకై ఈనెల చివరి వరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని 31 తర్వాత నిరవధిక సమ్మెలోకి పోతున్నట్లు మాధురి పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ ఉద్యోగులు వేణుతోపాటు పలువురు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ ట్రాఫిక్ పోలీసుల కౌన్సిలింగ్‌తో మారిన నడిపి మల్లయ్య

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాలతో ట్రాఫిక్ పోలీసులు జిల్లా కేంద్రంలో గత 15 రోజుల క్రితం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా బండారి నడిపి మల్లయ్య అనే రైతు పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడడంతో పోలీసులు అతనికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇదిలా ఉండగా బండారి నడిపి మల్లయ్య పోలీసులు ఇచ్చిన కౌన్సిలింగ్‌కు స్ఫూర్తి పొంది గురువారం జగిత్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ చేరుకొని ట్రాఫిక్ ఎస్సై,ఎఎస్సైలను కలిసి గత 15 రోజుల క్రితం ట్రాఫిక్ ఎస్సై నిర్వహించిన కౌన్సిలింగ్‌తో తనకు కనువిప్పు కలిగిందని ఇప్పటి నుండి తాగి వాహనాన్ని నడపనని ట్రాఫిక్ ఎస్సై ముందు తన అభిమతాన్ని తెలియజేశాడు. ఈ సందర్భంగా తాగి నడిపితే జరిగే అనర్థాలను హితబోధ చేసిన ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం, ట్రాఫిక్ ఎఎస్సై సంధాని లను నడిపి మల్లయ్య శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం మాట్లాడుతూ కౌన్సి లింగ్ ద్వారా ఒక వ్యక్తి మార్పు రావడం అభినందించదగిన విషయం అని



పేర్కొన్నారు. అనంతరం మల్లయ్యను ట్రాఫిక్ ఎస్సై సైతం సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు లక్ష్మీనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉంటే రానున్న రోజుల్లో జిల్లాలో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా ఉంటాయని ఒక మంచి ఉద్దేశంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, ట్రాఫిక్ గుర్తులు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్య క్రమాన్ని గురువారం ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టి ట్యూట్లో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మోటర్ వాహనాల చట్టం గురించి పోలీస్ చట్టాల గురించి తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు సీట్‌బెల్ట్, హెల్మెట్ పెట్టుకోవాలని, త్రిబుల్ రైడింగ్, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా వాహనాలు నడప రాదని అన్నారు. అనంతరం ప్రొజెక్టర్ ద్వారా ట్రాఫిక్ ఇన్స్టిట్యూట్‌లో గల ట్రాఫిక్ గుర్తులను, సిగ్నల్స్ యొక్క ఉపయోగాలను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం, ఆర్ఎస్ఐ కృష్ణ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయోత్సవ ర్యాలీ

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



చంద్రయాన్ 3 సురక్షితంగా విజయవంతంగా చంద్రుడిపై ల్యాండ్ అయిన శుభ సందర్భంగా కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వేదవ్యాస ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, విద్యార్థులతో గురువారం భారీగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో విద్యార్థినీ విద్యార్థులు జయహో ఇస్రో జయహో భారత్ వైజ్ఞానిక్ అంటూ నినాదాలు చేస్తూ శాస్త్రవేత్తలకు వారి విజయానికి గాను శుభాభినందనలు తెలియజేశారు. అలాగే మండల కేంద్రంలో గల బస్టాండ్ ఆవరణలో విద్యార్థులతో ఐఎస్ఆర్‌వో నమూనాను ప్రదర్శించారు. అలాగే రాకెట్ లాంచర్ ఎల్‌విఎం-3, విక్రమ్ లాండర్, ప్రగ్యాన్ రోవర్ల నమూనాలను ప్రదర్శించారు. అంబేద్కర్ విగ్రహం చుట్టూ మానవహారం ఏర్పాటు చేసి నినాదాలు చేశారు. విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన విద్యార్థులను ,వేదవ్యాస హై యాజమాన్యాన్ని పెద్దపల్లి శాసనసభ్యులు దాసరి మనోహర్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్, డైరెక్టర్ గుర్రం దివాకర్, ప్రిన్సిపల్ కోట సదయ్య, ఉపాధ్యాయులు శ్రీకాంత్, రహీం పాషా, వర్తక సంఘం సభ్యులు కోలేటి అశోక్, యాంసాని రాఘవులు, ఇమ్మడి శ్రీను, కోటేష్ భూమేష్ రాజు, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ ఇన్సూరెన్స్ తో కుటుంబానికి భరోసా

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎస్‌బిఐ ఇన్సూరెన్స్ లో నెలకు 1000 ప్రీమియం చెల్లిస్తే ప్రమాదశాత్తు ఏదనా జరిగితే కుటుంబానికి భరోసా ఉంటుందని ఎస్బిఐ రీజినల్ మేనేజర్ అనుపం ఆదర్ష్ అన్నారు. గురువారం మండలం ర్యాకేల్‌దేవ్‌పల్లి గ్రామానికి చెందిన కాసర్ల రాజిరెడ్డి ఎస్‌బిఐ ఇన్సూరెన్స్‌లో నెలకు 1000 ప్రీమియం చెల్లించారు. ఇటీవల ప్రమాదవశాత్తు యాక్సిడెంట్‌లో మృతి చెందడంతో నామిని కాసర్ల మంజులకు ఎస్‌బిఐ ఇన్సూరెన్స్ కింద 20 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వెంకటేశ్వరరావు, ఐలయ్యయాదవ్, సింగిరెడ్డి, ఎల్లవ్వ, రాజేశ్వర్‌రెడ్డి, తంగెళ్ల స్వప్న, నాగులపల్లి సర్పంచ్ వీరయ్యలతో పాటు బ్యాంకు మేనేజర్ అమరేందర్ నాయక్ అకౌంటెన్స్ ప్రవీణ్‌కుమార్, నాగరాజు, బ్యాంక్ సిబ్బంది పెద్దికుమార్, ప్రశాంతి,

## గాయపడ్డ వ్యక్తికి ఆర్థిక సహాయం

ఎలిగేడు,ప్రభాతవార్త : ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామంలో ఇటీవల కాట్నపల్లి చౌరస్తాలో ప్రమాదానికి గురైన యాదగిరి రాజు ముదిరాజ్‌కు ఆర్థిక సాయం అందించిన జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు కొలిపాక నరసయ్య, ముదిరాజ్ నరసయ్య మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే ఇన్సూరెన్స్ ఫండ్స్‌ను వెంటనే అందించాలని జిల్లా అధికారులకు తెలియడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్ నబ్బు మల్లయ్య, ఎలిగేడు మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు రాయనవేని శ్రీనివాస్, నర్సాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు యాద గిరి రవి, ముదిరాజ్ కులస్థులు పాల్గొ న్నారు.



# జగిత్యాల వార్త



## పొలస్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :




జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌కు మళ్లీ టికెట్ కేటాయించిన సందర్భమును పురస్కరించుకొని పొలాస శ్రీ పొలస్తేశ్వర స్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ మద్దిపెల్లి కొండల్ రావు, పాలకవర్గం ఆధ్వర్యంలో స్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండో సారి మళ్లీ గెలవాలని స్వామిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రంగు రాజయ్య, భారతవు భూమయ్య, రాజలింగం, పేర్ల మహేష్, ఆటుకుల తిరుపతమ్మ, గుండేటి బేబి రాణీరాజు, మేనేజర్ కొండ్ర రవి, పూజారులు గోవర్ధన్, గోపాల్ పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ మానిటర్ విరాళం

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెల్గటూర్ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్‌రెడ్డి కంప్యూటర్ మానిటర్‌ను విరాళంగా అందజేసినారు. వారి వెంట మాజీ ఉప సర్పంచ్ చెన్న వెంకటస్వామి మన్నే జితేందర్, సింగతి శ్రీనివాస్, వేనింక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షునికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రాజ్యసభ సభ్యులు దివకొండ దామోదర్‌రావు నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి జగిత్యాల నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం ఎంపి నిధుల నుండి నిధుల మంజూరు చేసినందుకు వారిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రస్తుత రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బి.వినోద్‌కుమార్, నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలే నా విజయానికి సోపానాలు

**- బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ**



**చందుర్తి, ప్రభాతవార్త.**

ముఖ్యమంత్రి కెసిఆర్ చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే నా విజయానికి సోపానాలని బిఆర్ఎస్ వేముల వాడ నియోజక వర్గ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహా రావు అన్నారు. గురువారం చందుర్తి మండలం మల్యాల గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి కెసిఆర్ ప్రవేశ పెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలే మళ్లీ బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకు వస్తుందని అన్నారు. వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు ఆశీర్వాదంతోనే రానున్న ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముందుకు సాగుతానని అన్నారు. తామంతా బిఆర్ఎస్ కుటుంబ సభ్యులమని, అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి అందరం కలిసికట్టుగా పని చేస్తామని అన్నారు. వేములవాడ నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీ చాలా పటిష్టంగా ఉందని, తమ గెలుపు ఖాయమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దూరదృష్టి కలిగినటువంటి నాయకుడని, అందుకే రాష్ట్రం ఏర్పడిన అనతి కాలంలోనే అనేక విజయాలు సాధించిందని అన్నారు. ఎమ్మెల్యే రమేష్‌బాబు వల్లనే నియోజక వర్గంలో తమ కార్యకర్తలు ఎంతో క్రమశిక్షణతో ఉన్నారని అన్నారు. తమలో ఎలాంటి వర్గ విబేధాలు లేవని, అది కొద్ది రోజులలోనే చిన్న చిన్న సమస్యలన్ని పరిష్కారం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. నియోజక వర్గంలో ప్రతిపక్ష పార్టీలు చాలా వెనుకంజలో ఉన్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ కార్యకర్తల కృషితో తమ గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీకాంత్ రెడ్డి సేవలను గుర్తించి ప్రభుత్వం జిల్లా అధికారిగా నియమించాలి

**- పిడిఎస్‌యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి అహర్నిశలు ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు గుర్తించి ప్రభుత్వం వారిని జిల్లా అధికారిగా నియమించాలని పిడిఎస్‌యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. అనునిత్యం ప్రజల సేవకుడిగా రాత్రి, పగలు అనకుండా నిరంతరం ప్రజల సేవ కోసం పాటుపడి అహర్నిశలు కష్టపడి ప్రజల ఊపిరి తన ఊపిరిగా భావించి అందరి హృదయాలతో చిరస్థాయిగా నిలిచిన డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఎన్నో ఉన్నత పదువులు అందిపుచ్చుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన పేద ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ డాక్టర్ అవార్డు అందజేసింది. వారి యొక్క సేవలు వెలకట్టలేనివని వారి యొక్క సేవలు ప్రభుత్వం వెంటనే గుర్తించి వారిని జిల్లా అధికారిగా నియమించాలని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వారిని ఈ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# మిర్చి, పత్తి రైతులకు అవగాహన సదస్సు

**ముత్తారం, ప్రభాతవార్త.**



ముత్తారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రామగిరి కృషి విజ్ఞాన కేంద్రంకు చెందిన శాస్త్రవేత్తల సౌజన్యంతో పత్తి, మిర్చి రైతులకు గురువారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ మిరప, పత్తి పంటలు సాగు చేసే రైతులు తీసుకోవాల్సిన యాజమాన్య సంరక్షణ చర్యల పద్ధతులపై రైతులకు సందేహాలను నివృత్తి చేశారు. ఆర్‌బిఎస్ మండల అధ్యక్షుడు చంద్రమౌళి మాట్లాడుతూ బిసిఐ వారు వ్యవసాయ శాఖ అధికారుల సహకారంతో ఇలాంటి రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో బిసిఐ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సతీష్ కుమార్, రామగిరి శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వెంకన్న, డాక్టర్ భాస్కర్, డాక్టర్ వినోద్, మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్, వైస్ ఎంపిపి రవీందర్ రావు, ఆర్‌బిఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చల్ల సమ్మయ్య, బిసిఐపియు మెనేజర్లు మహేందర్, సాయి ప్రకాష్ రెడ్డి, ఫీల్డ్ ఫెసిలిటేటర్లు యుగేంధర్, రాజశేఖర్, కాల్వ శ్రీరాంపూర్ బిసిఐ సిబ్బంది, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు స్మార్ట్ టెలివిజన్ బహుకరణ

**ధర్మపురి, ప్రభాతవార్త :**



ధర్మపురి మండలం దోనూర్ గ్రామానికి చెందిన నవ యువ యూత్ సభ్యులు అదే గ్రామానికి చెందిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు స్మార్ట్ టెలివిజన్‌ను గురువారం బహుకరించారు. నవ యువత సభ్యులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం ఏదైనా చేయూత ఇవ్వాలని ఆలోచించారు. దాంతో వారంతా కలిసి రూ. 20వేలతో స్మార్ట్ టెలివిజన్‌ను కొనుగోలు చేసి ఉపాధ్యాయుల చేతుల మీదుగా పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్బంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ వారు బహుకరించిన టెలివిజన్ బోధన అభ్యసన కార్యక్రమానికి చాలా ఉపయోగపడుతుందని పేర్కొంటూ నవయుగ యూత్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాశెట్టి రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెన్షనర్లకు ఓటింగ్ యంత్రంపై అవగాహన

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**

పదవి విరమణ పొందిన ప్రభుత్వ పెన్షనర్లకు తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆద్వర్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం వినియోగంపై అవగాహన కల్పించారు. గురువారం నేతాజీ కళాశాల సమావేశ మందిరంలో విద్యార్థులకు పెన్షనర్లకు పెన్షనర్స్ అసోసియేషన్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. రానున్న ఎన్నికల్లో 80 ఏండ్లు నిండిన వృద్దులు ఇంటి నుంచి ఓటు వేసే విధంగా సౌకర్యాలు సంబందించిన అధికారులు కల్పిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెన్షనర్స్ ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, జిల్లా సహాయ అధ్యక్షులు, రిటైర్డ్ తహశీల్దార్ పిసి హన్మంతరెడ్డి, సీనియర్ సిటిజన్స్ జిల్లా ఉపాధ్యాక్షులు వి. ప్రకాష్, సింగం గంగాధర్, ఎండి యాకూబ్ కాలేజి కరెస్పాండెంట్ సింగం భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

# మంత్రి , ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ లను కలిసి ధన్యావాదాలు తెలిపిన కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



తెలంగాణ సిఎం కేసీఆర్ హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధిగా ప్రకటించిన సందర్భంగా గురువారం పౌరసర ఫరాల శాఖ మంత్రి మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి ధన్య వాదాలు తెలిపారు. మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, హుజురాబాద్ గడ్డమీద గులాబీ జెండా ఎగురవేసి సిఎం కేసీఆర్ కు బహుమతిగా ఇస్తానని అన్నారు. నాకు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధిగా టికెట్ రావడానికి కృషి చేసి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రం

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట మున్సిపాలిటీలో ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు కు అవుట్ సోర్సింగ్ సిబ్బంది జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం వినతి పత్రం సమర్పించారు. మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రం సమర్పించిన అనంతరం ఔట్ సోర్సింగ్ జేఏసి నాయకులు మాట్లాడుతూ.... ఎన్నో సంవత్సరాలుగా అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న సిబ్బంది పరిస్థితిని ఆలోచించి మమ్మల్ని పర్మినెంట్ చేయాలని వారు ప్రభుత్వాన్ని అధికారులను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ జేఏసి నాయకులతో పాటు అవుట్ సోర్సింగ్ సిబ్బంది రాజేందర్, సారయ్య, రాజు, సంపత్, సదాశివ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, పాషా, నందు, రాజేందర్, కుమార్, సరోజన, రజిత, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మాచనపల్లిలో సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**



మాచనపల్లి గ్రామంలో దివ్యాంగులకు వెయ్యి రూపాయలు పెంచిన సందర్బంగా గ్రామంలో సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులు సంబరాలు చేసుకుని మేమంతా కేసీఆర్ వెంటే ఉంటామని హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొజ్జం కల్పన, తిరుపతి రెడ్డి, ఎంపిటిసి పోల్సాని రాజేశ్వర్ రావు, మాజీ సర్పంచులు పర్లపల్లి రమేష్, కనవేన రాజమల్లు, ఉప సర్పంచ్ వేల్పుల శ్రీకాంత్, పర్లపల్లి అశోక్, పర్లపల్లి నాగరాజ్, కనవేన నాగరాజు, గ్రామశాఖ దివ్యాంగుల అధ్యక్షులు పింగిళి సత్తిరెడ్డి, ఎజ్జ తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ పాలనతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి

వీణవంక, ప్రభాత వార్త:



ప్రధాని మోడీ పాలనతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అస్సాం రాష్ట్రం ఎమ్మెల్యే ధర్మేశ్వర్ కొన్వర్ అన్నారు. గురువారం వీణవంక మండల కేంద్రంలో జరిగిన ప్రవాస్ యోజన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... మోదీ దార్శనీకత బలమైన ఆర్థిక విధానాల వల్ల ఆర్థికాభివృద్ధి, వాణిజ్యం, వ్యవసాయం, విద్య, వైద్యం, భద్రత సాధ్యమైందన్నారు. రాబోయే ఎన్నికల్లో మనమందరం శక్తి వంచన లేకుండా కృషి చేసి బిజెపిని అధికారంలోకి తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ఈటల రాజేందర్ లాంటి బలమైన నాయకుని నాయకత్వంలో బిజెపి అధికారంలోకి రాబోతుం దని ఆశాభావం వ్యక్తం చేశారు.

**- దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అస్సాం ఎమ్మెల్యే**

వీణవంక మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అస్సాం రాష్ట్ర ఎమ్మెల్యే ధర్మేశ్వర్ కొన్వర్ తో పాటు అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, నర్సింహ రాజు, నరేష్, ఆదిరెడ్డిలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ



కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి, జిల్లా కార్యదర్శి నర్సింహ రాజు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, జిల్లా కో ఆర్డినేటర్ పుప్పాల రఘు, జిల్లా ప్రతినిధులు నరేష్, పెద్ది మల్లారెడ్డి, సమ్మిరెడ్డి, ఎనగంటి శ్రీనివాస్, మండల నేతలు మోటం వెంకటేష్, ఉడుత కుమార్, సురేందర్, బూత్ అధ్యక్షులు శ్రీనివాస్, సంతోష్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత

గంభీరావుపేట, ప్రభాతవార్త:



పాముకాటుతో మృతి చెందిన గంభీరావుపేట మండలం బరిగెలగూడెంకు చెందిన బరిగెల ఎల్లయ్య బాధిత కుటుంబానికి పూర్వ విద్యార్థులు గురువారం చేయూతనందించారు. ముందుగా ఎల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం1990-92 ఇంటర్‌కు చెందిన పూర్వ విద్యార్థులు రూ. 31,500ల ఆర్థికసహాయాన్ని మృతుని భార్య లక్ష్మి కుటుంబానికి అందచేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మహబూబ్‌అలి, పర్శరాములు, నాగరాజుగౌడ్, శ్రీనివాస్‌రావు, బుచ్చిబాబు, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్‌ను కలిసిన రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గురువారం హైదరాబాద్ ప్రగతి భవన్‌లో సిఎం కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రామగుండం నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ప్రకటించినం దుకు కృతజ్ఞతలు తెలిపి, ఆశీర్వాదం తీసుకున్నారు. నియోజక వర్గంలోని నాయకులను, కార్యకర్తలను సమన్వయంతో కలుపుకు పోతానని, సిఎం కెసిఆర్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గెలిచి, నియోజక వర్గంలో గులాబీ జెండా ఎగురవేస్తామని అన్నారు.

## 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

317 జీవో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెరంబదూర్ లింబగిరి స్వామి, జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్యలు పిలుపునిచ్చారు. గురువారం తపాస్ సంఘ సభ్యత్వాన్ని మల్లాపూర్ మండలంలోని పలు పాఠశాలల్లో జరిపారు. ఈమేరకు వారు మాట్లాడుతూ 317జిఓ బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని వారిని స్థానికత ఆధారంగా వారి స్వస్థలాలకు పంపించాలని డిమాండ్ చేశారు. కాంట్రిబ్యూటర్ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పాఠశాలలో దీర్ఘకాలికంగా ఉన్న ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కారించాలని, పిఆర్సి కమిటిని వెంటనే నియమించి ఐఆర్ ప్రకటించాలని, స్కావెంజర్‌లని నియమించాలని, ఉపాధ్యాయుల బదిలీల ప్రమోషన్ల షెడ్యూల్డ్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## బీసిలకు అసెంబ్లీ ఎన్నికల్లో అన్యాయం చేస్తే సహించేది లేదు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రాబోయే ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేస్తే సహించేది లేదని బిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శహన్మండ్లు అనాన్నరు.గురువారం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పర్శహన్మండ్లు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీల బీసిలకు 60 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ విడుదల చేసిన జాబితను సవరించాలని అన్నారు.కాంగ్రెస్ బిజేపి,పార్టీలు సీట్ల కేటాయింపులో సామాజిక న్యాయం పాటించాలని అన్నారు.బిఆర్ఎస్ విడుదల చేసిన జాబితలో కేవలం 23 శాతం సీట్లు కేటాయించడంపై బీసి సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఖడించడం జరిగిందన్నారు. బీసిలకు సామాజిక న్యాయం దక్కేవరకు బీసి సంక్షేమ సంఘం అధ్వర్యంలో పోరాటం చేస్తూనే ఉంటామాన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశం యాదవ్, రమాగౌడ్, కమలాకర్, రాజు, కైలాస్, సుజిత్, నవీన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘ కమ్యూనిటి హాల్ నిర్మాణంకై ప్రొసిడింగ్ కాపీ అందజేసిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



పట్టణంలోని పద్మశాలి సంఘ భవనంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పద్మశాలి సంఘ కమ్యూనిటి హాల్ నిర్మాణంకై రూ.80లక్షల ప్రొసిడింగ్ కాపీని గురువారం సంఘ అధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాంకు అందజేశారు. ఈమేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ తానను నాలుగు సార్లు గెలిపించి 15 సం.లు మీ సేవలో ఉన్నానని ఇప్పుడు సిఎం కెసిఆర్ తన కొరిక మేరకు తన కుమారుడు డా.కల్వకుంట్ల సంజయ్‌కి ఇచ్చారాని మరోసారి ఎమ్మెల్యేగా కల్వకుంట్ల సంజయ్‌ని ఆశీర్వాదించాలని కోరారు. గతంలో సంఘ కమ్యూనిటి హాల్ కొరకు కొత్త నిధులు కేటాయించడం జరిగిందని నిర్మాణ పనులు జరిగాయని ఇప్పుడు మరో 80లక్షలు కేటాయించినట్లు తెలిపారు. తాను ఎల్లప్పుడూ కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల వారికి సహకరించాలని అలాగే ఈ సారి వచ్చే ఎన్నికల్లో తన కుమారుడు సంజయ్‌ని ఆశీర్వాదించి అత్యధిక మెజార్టితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మున్సిపల్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, భీమనాతి సత్యనారాయణ, కుల బాంధవులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ని కలిసిన ప్రజాప్రతినిధులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా డా.కల్వకుంట్ల సంజయ్‌ని, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుని చిట్టాపూర్ సింగిల్ విండో చైర్మెన్ మోహన్‌రెడ్డి, మెట్‌పల్లి సింగిల్ విండో డైరెక్టర్ కొమ్ముల రాజేశ్వర్‌రెడ్డిలు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేముల రవీందర్‌రెడ్డి, గోపిడి జీవన్‌రెడ్డి, పుడుకరం నవీన్‌రెడ్డి, మాధవ్‌రెడ్డి, క్యాతం జీవన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## బీజేపీలో చేరిన యూత్ కాంగ్రేస్ నాయకులు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సమక్షంలో కొండు లక్ష్మణ్ తో పాటు 20 మంది యువకులు బీజేపీ లో చేరారు.వీరికి అస్సాం ఎమ్మెల్యే సుశాంత్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడి పరిపాలన,యువతకి చేస్తున్న మంచి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు యువకులు తెలిపారు.సునీల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ నమ్ముకున్న కార్యకర్తలను ఎప్పుడు కూడా పట్టించుకోలేదని,యువత చేతిలోనే మన దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు.యువత రాజకీయాల్లోకి రావాలని,ఆనాడు తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని మంత్రిగా శ్రీధర్ బాబు ఉన్న సమయంలో ఒక నియంతల అణిచి వేశాడని అన్నారు.ఇంతమంది యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించలేకపోయారని,రానున్న రోజుల్లో బీజేపి పార్టీ అధికారంలోకి వచ్చాక స్థానిక యువతకు పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పిస్తామని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు,జిల్లా అధికార ప్రతినిది పోతరవేణి క్రాంతి,సీనియర్ నాయకులు ఎడ్ల సదాశివ్,సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ తొట్ల రాజు,రేణుకుంట్ల విజయ్,కుంట చక్రి,బర్ల నరేందర్,ఊదరి కొమురయ్య,రాజ్‌కుమార్,రమేష్,జాని తదితరులు పాల్గొన్నారు.

## పుట్ట మధు గెలుపు కోసం ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత

రామగిరి-ప్రభాతవార్త



సెంటినరి కాలనీలోని శ్రీ కోదండ రామాలయం,సాయిబాబా ఆలయాల చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గ ఎంఎల్ఏ గా భారీ మెజారిటితో పుట్ట మధు గెలుపొందాలని బేగంపేట సర్పంచ్ బుర్ర పద్మ శంకర్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయాల అభివృద్ధికి 10,021 రూపాయలు ఆలయ చైర్మన్ కు ఇవ్వడం జరిగిందని అన్నారు.అలాగే పుట్ట మధు ఎంఎల్ఏ గా గెలిచిన వెంటనే మరో 10,016 రూపాయలు ఆలయ అభివృద్ధికి సాయిబాబా ముడుపు పుట్ట మధు చేతుల మీదుగా చెల్లిస్తానని మొక్కుకోవడం జరిగిందని సర్పంచ్ తెలిపారు.

## వికాస్ డిగ్రీ కాలేజి విద్యార్థికి రాష్ట్రస్థాయి ర్యాంకు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త




సిరిసిల్ల పట్టణంలోని వికాస్ డిగ్రీ కాలేజి విద్యార్థిని చెన్నమేణి సుప్రియకు పిజి ఎంట్రెన్స్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధిచడంతో డిగ్రీ కాలేజి ప్రిన్సిపల్ దిడ్డి శ్రీనివాస్ అభినందించారు.తెలంగాణ రాష్ట్ర సిపిగేట్‌లో రాష్ట్ర స్థాయి 14 ర్యాంకు సాదించడండం జరిగిందన్నారు.శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ కష్టంతో కాకుండా ఇష్టంతో చదువి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యపక బృందం పాల్గొన్నారు.

# చెలిమి పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా విద్యాధికారి బి.జగన్మోహన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉన్నత పాఠశాల పురాతన జగిత్యాలలో చెలిమి పోస్టర్‌ను జిల్లా విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు, యువత వారి ఎదుగుతున్న క్రమంలో ఎన్నో రకాల సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఈ ప్రతికూలత కొన్నిసార్లు పైకి కనిపిస్తుందని, కొన్నిసార్లు నిగూడంగా ఉంటుందని, దీని ప్రభావం వల్ల మానసిక భావద్వేగ సామాజిక అభివృద్ధి క్రమంపై ఉంటుందని వారన్నారు. ఈ ప్రతి కూలతలు పిల్లల అభివృద్ధి దశలను సాధించడాన్ని పాఠశాలల్లో నిలుపుదలను అభ్యసనంలో నిమగ్నం కావడాన్ని ఏకాగ్రతను ఇతరులతో ఆరోగ్యకరమైన సంబందాన్ని కలిగి ఉండడాన్ని పేదరికం నుండి బయటపడే సామర్థ్యాన్ని జీవితంలో ఎదురయ్యే చెలిమి కార్యక్రమం లక్ష్యం అన్నారు. గత సంవత్సరం ఢిల్లీ ప్రభుత్వం ఈ కార్యక్రమం ప్రవేశపెట్టి సత్ఫలితాలను సాధించడమైందని మన తెలంగాణ ప్రభుత్వం ఈ సంవత్సరం పైలట్‌గా జిల్లాకు ఒక పాఠశాలను చెలిమి కార్యక్రమం కింద ఎంపిక చేయడం జరిగింది. అందులో మన



పాఠశాల అనగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల(పురాతన ) జగిత్యాలను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. రామానుజన్, ఉపాధ్యాయులు బి. ఆనందరావు, రజిత, ఫెసిలిటేటర్లు, బి మల్లికార్జున్, డి. అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చీఫ్ విప్ భాను ప్రసాద్ రావుతో ఎమ్మెల్యే దాసరి భేటీ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి అసెంబ్లీ స్థానానికి బిఆర్ఎస్ అభ్యర్థిగా సిఎం కెసిఆర్ దాసరి మనోహర్ రెడ్డిని మూడవ సారి అవకాశం ఇచ్చిన సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ భాను ప్రసాద్ రావుతో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గురువారం భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని భాను ప్రసాద్ రావు నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు మిఠాయిలు తినిపించి, భాను ప్రసాద్ రావు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ ఉన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం

- మంథని ఎమ్మెల్యే, ఎఐసిసి కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు - కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**ముత్తారం, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని, అందరికీ అందుబాటులో పాలన ఉంటుందని మంథని ఎమ్మెల్యే, ఎఐసిసి కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, ముత్తారం మండల మాజీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య ఆధ్వర్యంలో ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు జంగా సమ్మయ్య యాదవ్, మూగ సంపత్ ముదిరాజ్, కలవేన సదయ్య ముదిరాజ్, అలవేన తిరుపతి ముదిరాజ్, మూగ రాజేశం, కుక్కల మల్లేష్, తుమ్మల శ్రీనివాస్, పాండవుల స్వామితోపాటు మరో 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంథని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమం సందర్భంగా పార్టీలో చేరిన వారికి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ సర్కారు పూర్తిగా ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని, ఇక రాష్ట్రంలో కెసిఆర్ సర్కారు కుటుంబ పాలన నడిపిస్తుందని, ప్రజలు వీరి పాలనలో అరిగోసలు పడుతున్నారని అన్నారు. సామాన్యులకు అందుబాటులో ఉండేవిధంగా పాలన అందించడం కాంగ్రెస్‌తోనే సాధ్యమని, రానున్నది



అంతా కాంగ్రెస్ పాలనేనని అన్నారు. కార్యక్రమంలో ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ, నాయకులు బియ్యాని శివ కుమార్, వాజిద్ పాషా, అల్లం కుమారస్వామి, గాదం శ్రీనివాస్, బక్కతట్ల కుమార్, కోల విజయ్, వార్డు సభ్యులు ఆకోజు అశోక్, మూగ రజిత రవీందర్, బోనగాని రమేష్, తుమ్మల లక్ష్మి సదానందం, చొప్పరి రాజాలు, చొప్పరి సదయ్య, తోడేటి శశి కుమార్, మండల రమేష్, దాసరి చంద్రమౌళి, తీగల సత్యనారాయణ రావు, నరెడ్ల సదానందం, రత్న కొమురయ్య, బోయిని రాజనర్సయ్య, సుదాటి సంపత్ రావు, ఎండి. రజాక్, రత్న రవి తదితరులున్నారు.

# మహిళలు రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

- తెలంగాణ గ్రామీణ బ్యాంకు రాష్ట్ర చైర్మన్ శోభ






**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** మహిళలు తమ బ్యాంకు ద్వారా ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు రాష్టట చైర్మన్ శోభ అన్నారు. వేములవాడ పట్టణంలో గురువారం భారీ రుణమేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల రీజినల్ పరిధిలో 51 తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖల పరిధిలో రూ.42 కోట్ల రుణాల మంజూరు చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు రాష్ట్ర చైర్మన్ శోభ మాట్లాడుతూ ఇంత పెద్దమొత్తంలో ఒకేసారి ఇవ్వడం సాధ్యం కాదని, తమ బ్యాంకు 100 శాతం 350 గ్రూపుల సభ్యులకు ఇన్ని కొట్ల రుణాలు నేడు అందిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. 1992వ సంవత్సరం నుండి స్వయం సహాయక సంఘాలు ప్రారంభించారన్నారు. 20 లక్షల వరకు తమ గ్రామీణ బ్యాంకులో ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళలు చిన్న కుటీర పరిశ్రమలు స్థాపించి పెద్ద పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నారు. ఇందుకోసం తమ బ్యాంకు ఇచ్చే రుణాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ సుశాంత్ కుమార్, వేములవాడ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు, డిఆర్‌డివో గౌతంరెడ్డి, ఏఆర్‌డివో రవికుమార్, డిపిఎం సుధారాణి, జిల్లా సమైక్య అధ్యక్షురాలు సరిత, తెలంగాణ గ్రామీణ బ్యాంకు జిల్లాలోని అన్ని శాఖల మేనేజర్లు, ఐకెపి ఎపిఎం, సిసిలు తదితరులు పాల్గొన్నారు.

## కోట్ల నర్సింహ స్వామి దేవాలయాన్ని

# సందర్శించిన కర్ణాటక ఎమ్మెల్యే



**గంగాధర ప్రభాతవార్త:** ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భాగంగా చొప్పదండి నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన కర్ణాటక రాష్ట్ర కలబ్రుంగి రూరల్ నియోజక వర్గ ఎమ్మెల్యే శ్రీ బస్వరాజు మట్టిమడు గురువారం కోట్ల నర్సింహులపల్లి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈయనవెంట మండల బిజేపి నాయకులు పెరుక శ్రావణ్, బిజేపి కార్యకర్తలు ఉన్నారు.

## మహిళలు రుణాలు సద్వినియోగం చేసుకుని

# పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

- తెలంగాణ గ్రామీణ బ్యాంకు రాష్ట్ర చైర్మెన్ శోభ




**వేములవాడ ప్రభాతవార్త:** మహిళలు తమబ్యాంకు ద్వారా ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి సాధించి పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు రాష్ట్రచైర్మెన్ శోభఅన్నారు. ఈ మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని గురువారం బారీ రుణమేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగితాయల రిజయన్ పరిధిలో 51 తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖల పరిధిలో 42 కోట్ల రూపాయల రుణాలు మంజూరు చేసి పంపిణి చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు రాష్ట్ర చైర్మెన్ శోభ మాట్లాడుతూ ఇంత పెద్ద మొత్తంలో ఇవ్వడం సాద్యంకాదని, తమ బ్యాంకు 100% 350 గ్రూపుల సభ్యులకు ఇన్ని కోట్ల రుణాలు ఇస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. 1992వ సంవత్సరం నుండి స్వయం సహాయక సంఘాలు ప్రారంభించారన్నారు. 20 లక్షల వరకు తమ గ్రామీణ బ్యాంకులో ఇవ్వడం జరుగుతుందనిఅన్నారు. మహిళలు చిన్న కుటీర పరిశ్రమలు స్థాపించి పెద్ద పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని అన్నారు. ఇందుకోసం తమ బ్యాంకు ఇచ్చే రుణాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ సుశాంత్‌కుమార్, వేములవాడ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు, డిఆర్‌డిఒ గౌతమ్‌రెడ్డి, ఏఆర్‌డిఒ రవికుమార్, డిపిఎం సుధారాణి, జిల్లా సమైఖ్య అద్యక్షురాలు సరిత, తెలంగాణ గ్రామీణబ్యాంకు జిల్లాలోని అన్ని శాఖల మేనేజర్లు ఐకెపి, ఏపిఎం సిసిలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తీజ్ ఉత్సవాలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** ప్రతీ ఏటా గోర్ ప్రజలు జరుపుకునే తీజ్ ఉత్సవాలు గురువారం గంభీరావుపేట మండలం జగదాంబతాండాలో ఘనంగా జరుపుకున్నారు. పాడిపంటల సౌభాగ్యం, జంజారుల సంతానం, వివాహం కాని యవతులకు వివాహం జరుగుతుందనే విశ్వాసంతో ప్రతీ ఏటా శ్రావణమాసంలో గిరిజనుల సాంప్రధాయ పండుగయిన తీజ్ ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటారు. నవధాన్యాలు, గోధుమల మొలకలతో ఆటపాటలతో ఉత్సవాలను జరుపుకున్నారు. తీజ్ ఉత్సవాలు మొదలయిన నుండి తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు జరుపుకుని అనంతరం మొలకలను చెరువులలో నిమజ్జనం చేస్తారు. ఇట్టి తీజ్ ఉత్సవాలలో కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, తండా వాసులు పాల్గొన్నారు.



# కరీంనగర్‌లో కారెక్కి కమలం తిరుగోతుంది

- ములాఖాత్ లేదు కాని మిలాఖత్ అయినట్టుంది
- మంత్రి, ఎంపీ మధ్య అనుబంధం ఉందన్నట్టేనా?
- గ్రానైట్ కథ ఏమైంది? - ఏఐఎఫ్‌బీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి




**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ఒకరినొకరు విమర్శలు చేసుకున్నారని, ప్రత్యర్థులుగా నాటించారని, మీరిద్దరూ అగ్గిమీద గుగ్గిలంలా మండిపోతే మాకేదో మంచి జరుగుతుందనుకున్నాం కానీ ఏండ్లు గడుస్తున్నా చర్యలు చేపట్టడం లేదెందుకని, చెప్పాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని, కరీంనగర్‌లో కారెక్కి కమలం తిరుగోతుందని చెప్పడానికి ఇంతకన్నా నిదర్శనం మరొకటి లేదని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏఐఎఫ్‌బీ అంబటి జోజిరెడ్డి అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. కమలం వాడకుండా ఉండాలంటే కారులో ఏసీ అవసరం అనుకుందో ఏమో కానీ కమల వికాసం కరీంనగర్ ప్రజలకు విలాపం మిగుల్చుతున్నారనిపిస్తోందని, మూడేళ్ల క్రితం కరీంనగర్ సమీపంలోని గ్రానైట్ దందా వెనక జరిగిన అక్రమాలపై కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మీడియా ముందు మాట్లాడిన తీరు చూసి మేమంతా సంబరపడిపోయామని, కరీంనగర్ ప్రజల పాలిట శాపంగా మారిన గ్రానైట్ మాఫియా అక్రమాలు వెలుగులోకి వచ్చినట్టయితే మేమంతా కొద్దో గొప్ప ప్రకృతిని కాపాడుకుంటామని ఆశించామని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ ఎంపీనే రంగంలోకి దిగాడంటే గ్రానైట్ మాఫియా పనైపోయిందని ఊహించామని, కానీ ఇదంతా ఆరంభ శూరత్వమేనని, అంతిమం వరకు కొనసాగలేదని ఇప్పుడు అర్థం అవుతుందని, కరీంనగర్ నుండి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న గంగుల కమలాకర్ కుటుంబానికి గ్రానైట్ వ్యాపారంతో సంబంధాలు ఉన్నందున ముందు రచ్చ చేసి తరువాత ఊరుకోవడం, నేరెళ్ల ఘటనను పట్టించుకోకపోవడమే ఆయన వైఖరికి సాక్ష్యీభూతంగా మేము చెబుతున్నామని రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల విజయ్‌కుమార్, చొప్పదండి నియోజకవర్గం కన్వీనర్ పెద్దలు శేఖర్, టియుసిసి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కూరవెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థుల్లో జాతీయ భావం పెంపొందించేందుకే ఉచితంగా గాంధీ చిత్ర ప్రదర్శన

- జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్.జనార్దన్‌రావు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** విద్యార్థుల్లో జాతీయ భావం పెంపొందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం గాంధీ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించిందని జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్.జనార్దన్‌రావు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థుల కోసం జిల్లాలోని 13 థియేటర్‌లలో గాంధీ చిత్రాన్ని ఆగస్టు 16 నుండి 24 వరకు ప్రదర్శించగా 19945 మంది విద్యార్థులు గాంధీ చిత్రాన్ని తిలకించడం జరిగిందని ఆయన తెలిపారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎక్స్‌పైయిర్ డేట్ వచ్చింది: గంగాడి కృష్ణారెడ్డి

- ముందస్తుగా జిల్లా వ్యాప్తంగా బీజేపీ శ్రేణులను అరెస్టు చేసిన పోలీసులు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను, ప్రకటించిన సంక్షేమ పథకాలను, ప్రజలకిచ్చిన వాగ్దానాలకు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, 2014, 1019 ఎన్నికల సందర్భంగా ప్రకటించిన పథకాలను నేటికీ సక్రమంగా అమలు చేయలేని దౌర్భాగ్యస్థితిలో కేసీఆర్ సర్కార్ ఉందని రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ కరీంనగర్ జిల్లా బీజేపీ నేతలు గురువారం మంత్రి గంగుల కమలాకర్ ఇంటిముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. మంత్రి గంగుల ఇంటివైపు చొచ్చుక వెళ్లడానికి ప్రయత్నించిన బీజేపీ నేతలను, కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. తదనంతరం ఒక్కసారిగా ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడడంతో మంత్రి ఇంటి వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ముందస్తుగా జిల్లా వ్యాప్తంగా బీజేపీ శ్రేణులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకొని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం బీజేపీ నేతలందరినీ కరీంనగర్ పీటీసీకి తరలించారు. అరెస్టు అనంతరం జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కొనం కొట్లాడుతున్న పార్టీలను, ప్రశ్నించే గొంతుకలను అనగదొక్కే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. మోసపూరిత బిఆర్ఎస్ విధానాలను ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. మంత్రి గంగుల ఇంటి ముట్టడి కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పట్ల పోలీసులు అతిగా వ్యవహరించారని, పలువురు నాయకులకు, కార్యకర్తలకు గాయాల పాలయ్యారని, పోలీసుల వ్యవహార శైలిని బీజేపీ జిల్లా శాఖ పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. మంత్రి ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన బీజేపీ శ్రేణులందరికీ ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కళ్లెం వాసుదేవరెడ్డి, భాస సత్యనారాయణరావు, పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, మాడ వెంకట్‌రెడ్డి, రాపర్తి ప్రసాద్, కటకం లోకేష్, దుబాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా జయహో చంద్రయాన్-3



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో స్ఫూర్తిదాయకంగా, వేడుకగా నిర్వహించినటువంటి జయహో చంద్రయాన్-3 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చంద్రయాన్-3 గొప్పతనం గురించి మాట్లాడుతూ.. శాస్త్రవేత్తలు విక్రం సారాభాయి నుండి స్ఫూర్తి తీసుకొని భారతదేశ కీర్తి పతాకాన్ని జాబిల్లిపై సైతం రెపరెపలాడించడానికై చేసిన కృషి చాలా యోగ్యమైనదని, చారిత్రాత్మకమైనదని అభివర్ణిస్తూ ఈ విజయం వెనుక శాస్త్రవేత్తల పాత్ర ఎంతో విశిష్టంగా ఉందని, యువ శాస్త్రవేత్తలు సైతం ఇతర వ్యవహారాలను పరిగణించకుండా కేవలం మారిందని చెప్పారు. బుధవారం సాయంత్రం జరిగిన ఉత్కంఠ మరిచిపోలేనిదని, విజయవంతంగా జాబిల్లికి చేరుకోవడంతో చంద్రయాన్-3 చాలా సులభమైనదని, గొప్పనైదని అభివర్ణించారు. చారిత్రాత్మక విజయాన్ని అందుకోవడం ద్వారా శాస్త్రవేత్తలు ఒకరికి ఒకరు శుభాభినందనలు తెలియజేసుకొని చారిత్రాత్మక విజయాన్ని ఉత్సవంలా అందుకొని శుభాభినందనలు తెలియజేశారు. విజయ అనంతరం పాఠశాలలో పండుగ వాతావర్ణం నెలకొనడంతోపాటు స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారమిత పాఠశాలలో ప్రాజెక్ట్ టెస్ట్ లెర్నింగ్ అవార్డుల ప్రధానోత్సవం

- ఆకట్టుకున్న బెస్ట్ ప్రాజెక్ట్‌ల ప్రదర్శన



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో గురువారం 2022-23 విద్యాసంవత్సరంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు ఆధారిత అభ్యాసనప్రదర్శన ఇంటర్ పిబిఎల్ ముంగింపు వేడుకలను పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు, జెఎన్‌టీయుహెచ్ వైస్ ప్రిన్సిపాల్(ప్రొఫెసర్) డాక్టర్ టి.వేణుగోపాల్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు, ముఖ్యఅతిథులు మాట్లాడుతూ.. ఈ పిబిఎల్ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. డాక్టర్ టి.వేణుగోపాల్‌కు, డాక్టర్ ఇనుగంటి ప్రసాద్‌రావులకు పిబిఎల్ హెడ్ లలిత్ మోహన్ సాహు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనుకర్‌రావు, వినోదరావు, హనుమంతరావు, వియుఎం ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, శర్మిష్ఠ, రితేష్ మహతి, శ్రీకర్, ప్రోగ్రామ్ హెడ్ గోపీకృష్ణ, ఎస్ఓడి తిరుపతిరావు, పిబిఎల్ హెడ్ లలిత్ మోహన్ సాహు, పిబిఎల్ సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీపీజీఈటీ-2023 ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థినుల విజయకేతనం



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ ప్రకటించిన సీపీజీఈటీ-2023 ఫలితాలలో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మీ, జి.చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యాపకబృందం ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినులను అభినందించారు.

# రాబోవు ఎన్నికలలో గంగుల భారీ మెజారిటీతో గెలవాలి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** రాబోవు ఎన్నికలలో గంగుల కమలాకర్ భారీ మెజారిటీతో గెలిచి, మళ్లీ మంత్రిగా కరీంనగర్ ప్రజలకు సేవలు అందించాలని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తిరుమలలో వీవీఐపీ బ్రేక్ దర్శన్ ద్వారా కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, యజ్ఞ డెవలపర్స్ అధినేత, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు గాడిచర్ల శ్రీకాంత్ దర్శించుకుని స్వామివారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా మళ్లీ కరీంనగర్ టికెట్‌ను ఇచ్చి కరీంనగర్ జిల్లాలోని ఎమ్మెల్యేలను గెలిపించుకునే బాధ్యతను బీసీ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌కి అప్పజెప్పిన కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు నాగ మండపంలో ప్రసాదాన్ని అందించి, శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు.

# చట్టసభలకు స్థానాలు కల్పించిన వారికే ముదిరాజుల మద్ధతు

మల్యాల, ప్రభాత వార్త:



రాబోయే శాసనసభ ఎన్నికలలో ముదిరాజులకు స్థానాలు కల్పించిన వారికే తమ మద్దతు ఉంటుందని ముదిరాజ్ సంఘం నాయకులు అన్నారు. గురువారం మల్యాల మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో జిల్లా ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్ అసోసియేషన్, ముదిరాజ్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడారు. ప్రతిసారి ముదిరాజుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ అసెంబ్లీ స్థానాల కేటాయింపులో తీవ్ర అన్యాయం చేస్తున్నారని వారన్నారు. రాష్ట్రంలో 60 లక్షల మంది జనాభా కలిగిన ముదిరాజులకు అసెంబ్లీ స్థానాల కేటాయింపులో పార్టీలు అనుసరిస్తున్నారని అన్నారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి కూడా ప్రభుత్వంలో ప్రతిసారి అన్యాయమే జరుగుతుందని, రాబోయే ఎన్నికల్లో ముదిరాజుల సత్తా చూపిస్తామని ఏ పార్టీ అయితే న్యాయం చేస్తుందో ఆ పార్టీకే తమ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. చట్టసభల్లో అడుగుపెట్టకుండా తొక్కి పెడుతున్న పార్టీలకు ఈ ఎన్నికల్లో గుణపాఠం చెబుతామని వారు హెచ్చరించారు. రాబోయే ఎన్నికలే తమ భవిష్యత్తుకు దిశా నిర్దేశమని, ముదిరాజులకు సముచిత స్థానం కల్పించకపోతే ముదిరాజుల ఐకమత్యంతో పార్టీలకు భవిష్యత్తు లేకుండా తీర్పు చెబుతామని కూడా వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మల్యాల మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నర్సయ్య, మండల యూత్ అధ్యక్షులు పట్టణ యూత్ అధ్యక్షులు మల్లేశం, నీలం రవి, గడుగు రఘు, అంజన్న, రాజుతో పాటు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## 27న ఉద్యమకారుల సదస్సుకు తరలిరండి

- జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్

ఓదెల, ప్రభాత వార్త:

కొలనూర్ రైల్వే గేట్ దగ్గర ఆగస్టు 27న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు వాల్ పోస్టర్ ను తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ..... తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం సంక్షేమం కోసం, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటే లక్ష్యంగా 4 సంవత్సరాల క్రితం మన ఫోరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు లక్ష్యం కోసం అనేక కార్యక్రమాలు నిర్వ హించామని, తెలం గాణ రాష్ట్రం ఏర్పా టు కోసం ఎన్నో ఉద్యమాలు, తా గ్యాలు చేశామని 1200 మంది ఆత్మబలిదానాలు చే సుకున్నారని అ న్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా అనేక మంది ఉద్యమకారులు తమ భవిష్యత్, కుటుంబాల గురించి ఆలోచించకుండా ఉద్యమం చేశారు. కాని నేడు గుర్తింపు లేకుండా ఆత్మగౌరవం లేకుండా, జీవనోపాధి కరువై జీవిస్తున్నారని అన్నారు. కొందరు ధవాఖానాల చుట్టూ తిరుగుతున్నారని ఉద్యమ సమయంలో కేసీఆర్ వెంట నడిచిన ఉద్యమకారులకే ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని రాజకీయ పార్టీలు తమ మ్యానిఫెస్టో లో ఉద్యమకారుల సంక్షేమ బోర్డుని ప్రకటించాలని, ఉద్యమాకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రొ. జయశంకర్ సార్ బాటలో నడుస్తూ తెలంగాణ పునర్నిర్మాణం కోసం ప్రజాస్వామిక, సామాజిక తెలంగాణ కోసం కృషి చేస్తుందని, ప్రజాస్వామిక విలువలు కోసం ప్రజా సంఘంగా పనిచేస్తుందని తెలంగాణ ప్రజలందరికి తెలియజేస్తున్నామని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డుని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఉద్యమకారులు, ప్రజలతో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించి సదస్సు కు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పల్లపు కొమురయ్య, పెద్దిరెడ్డి రాజిరెడ్డి, కర్క మోహన్ రెడ్డి, బండారు చంద్రయ్య, మల్లారెడ్డి, ముత్యాల సత్యం, లింగయ్య, అనిల్, రమేష్ పాల్గొన్నారు.



# చంద్రయాన్ - 3 రాకెట్ విజయవంతం పట్ల సంబరాలు

రుద్రంగి, ప్రభాత వార్త:



చంద్రయాన్ – 3 రాకెట్ విజయవంతం పట్ల రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయులు, విద్యార్థులు సంబరాలు జరుపుకున్నారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చంద్రయాన్ – 3 రాకెట్ ప్రయోగాన్ని యూ ట్యూబ్ ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థులకు చూపించి రాకెట్ మాదిరి తయారు చేసి అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో ఇస్రో ఆకారంలో కూర్చొని జాతీయ జెండాలతో విజయోత్స వం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.... అంతరిక్ష పరిశోధనలపై అవగాహన పెంపొందిస్తే భారత్ భవిష్యత్తుకు మార్గదర్శనం చేసినట్లు అవుతుందన్నారు. శాస్త్రవేత్తల సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచానికి భారత్ దిక్సూచిలా మారుతుందన్నారు. దేశ అభివృద్ధిలో సాంకేతికత అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు. చంద్రయాన్ – 3 విజయం పట్ల ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి శంకర్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ హరినాథ్, రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

జమ్మికుంట, ప్రభాత వార్త:



సిఎం కేసీఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేస్తానని చెప్పి డబుల్ బెడ్ రూమ్‌లు, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, బిసి బంధు, గృహలక్ష్మి పథకం, దళిత బంధు హామీలు ఇంత వరకు నెరవేర్చని కారణంగా బిజెపి పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు గురువారం మంత్రి గంగుల కమలాకర్ ఇల్లు ముట్టడి చేసే సందర్భంగా పోలీసులు ఉదయం 5 గంటల నుండి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అందులో భాగంగా జమ్మికుంట పట్టణంలోని బిజెపి నాయకులను ముం దస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్టు అయిన బిజెపి నాయకులు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, ప్రధాన కార్యదర్శులు దొంతుల రాజ్ కుమార్, పల్లపు రవి, అప్ప మధు, మోతే స్వామి, ఎండి. జానీ, విజేందర్, రావుల శ్రీనివాస్, మోడం రాజు, కైలాష్ కోటి గణేష్, బూరుగుపల్లి రాము, దేవులపల్లి నవీన్ తదితరులు ఉన్నారు.

## ఎంబిబిఎస్ సీట్ సాధించిన విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోని వెంపేట గ్రామానికి చెందిన గాజంగి ఫణీంద్ర ఎంబిబిఎస్ సీటు సాధించగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యార్థి ఫణీంద్రను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌లు గురువారం శాలువతో ఘనంగా సన్మానించారు. భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు బొమ్మెన చిన్నయ్య, గాదె నర్సింగరావు, సదానందం, వేణు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## మంత్రి హరీష్ రావు, ప్రభుత్వ విప్‌లను కలిసిన మండల ప్రజా ప్రతినిధులు

వీణవంక, ప్రభాత వార్త:



రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డిలను గురువారం హైదరాబాద్ లో వీణవంక మండల జడ్పిటిసి వనమాల సాధావ రెడ్డి, సర్పంచులు కాంతా రెడ్డి, లక్ష్మి మహేందర్ రెడ్డి, ఎంపిటిసిలు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

వీణవంక, ప్రభాత వార్త:



భారత రాష్ట్రసమితి ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో గురువారం బిఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరై రేణుక తిరుపతి రెడ్డిలు మాట్లాడుతూ.... కేసీఆర్ సంక్షేమ పథకాలే అస్త్రంగా ప్రయోగించి ప్రతి కార్యకర్త గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కు తరలిరండి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణకు 25 ఆగస్టు ఉదయం 10 గంటలకు కూరగాయాల మార్కెట్ వద్ద ఉంటుందని, ఈ కార్యక్రమానికి తరలిరావాలని గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు, సంఘం గ్రామ అధ్యక్షులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, గౌడ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి గౌడ్, అమరగోని నర్సయ్య గౌడ్ వస్తున్నారని, పెద్దపల్లి జిల్లా నుండి గౌడ కుల బాంధవులు, గౌడ గీత కార్మిక సంఘం అధ్యక్షులు అధిక సంఖ్యలో వచ్చి ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. వారి వెంట డాక్టర్ సతీష్, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, మార్కా రమేష్, ఐలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన గ్రామాలను తీర్చిదిద్దడమే మా లక్ష్యం

**- చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ చైర్మన్ లక్ష్మీ నర్సింహా రావు**

చందుర్తి, ప్రభాతవార్త.



ఆరోగ్యవంతమైన గ్రామాలను తీర్చిదిద్దడమే చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ లక్ష్యమని చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ చైర్మన్, వేములవాడ నియోజక వర్గ బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మినర్సింహ రావు అన్నారు. చందుర్తి మండలం మల్యాల గ్రామంలో గురువారం చల్మెడ ఆనంద రావు వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్య విజ్ఞాన సంస్థ చైర్మన్ చల్మెడ లక్ష్మినర్సింహ రావు మాట్లాడుతూ గ్రామీన ప్రాంతాల ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మల్యాల గ్రామంలో నిర్వహించిన ఇంటింటి వైద్యం ద్వారా 1818 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులున్నారని తెలిపారు. కొత్తగా 22 మంది బిపి, 8 మంది షుగర్ వ్యాధి భారీన పడ్డారని అన్నారు. దాదాపు 6వేల జనాభా ఉన్న గ్రామంలో ఇంటింటికి వైద్య సేవల ద్వారా కేవలం 30శాతం మందిని కలవడం జరిగిందని అన్నారు. అందులో 12.5శాతం బిపి వ్యాధిగ్రస్తులున్నారని తెలిపారు. వ్యాధుల భారీన పడడానికి మనం తీసుకునే ఆహారం, వాతావరణం, చెడు అలవాట్లు ఇలా ఎన్నో రకాల కారణాలు ఉండవచ్చని, వైద్యులను సకాలంలో సంప్రదించడం వలన చాలా వ్యాధులను మొదట్లోనే గుర్తించచి శాశ్వతంగా నయం చేసుకోవచ్చని తెలిపారు. వైద్య శిబిరంలో భాగంగా వివిధ రకాల వైద్యులు అందుబాటులో ఉన్నారని, పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఆపరేషన్లు అవసరం ఉన్న వారికి తమ సొంత వాహనంలో కరీంనగర్‌లోని వెయ్యి పడకలు గల తమ ఆసుపత్రి నందు ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించి, మందులు అందజేసి ఇంటికి చేరవేస్తామని అన్నారు. వైద్య శిబిరాలు నిర్వహించి, గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవ చేసుకోవడం దేవుడు కల్పించిన అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. రొమ్ము, గర్భసంచి, ముఖ ద్వారా క్యాన్సర్ వలన ప్రతి మూడు నిమిషాలకు ఒక మహిళ మరణిస్తుందని అన్నారు. క్యాన్సర్ రోగుల సేవ నిమిత్తం 100 పడకలు కలిగిన క్యాన్సర్ ఆసుపత్రిలో కరీంనగర్‌లో ప్రతి నిత్యం ఎంతో మందికి వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మినారాయణ, కెడిసిసి డైరెక్టర్ జలగం కిషన్ రావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కమలాకర్ రావు, సర్పంచ్‌లు లింగంపల్లి కరుణాకర్, మ్యాకల పర్శ రాములు, రాపల్లి గంగాధర్, దమ్ము అంజయ్య, అంబిరి కల్పన నరేష్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు మాదాసు వేణు, లింగంపేట ఎంపిటిసి పెగ్గర్ల రమేష్ రావు, నాయకులు కరుణాకర్ రావు, శ్రీనివాస్, లింగంపల్లి బాబు తదితరులున్నారు.

## పనులు చేయకుండానే టోల్ ఫీజు ఎలా వసూలు చేస్తారు

**- బిఎస్‌పి రాష్ట్ర నాయకులు సంపత్**

పాలకుర్తి, ప్రభాతవార్త.

బసంతనగర్ హెచ్‌కెఆర్ టోల్ ప్లాజా యాజమాన్యం పనులు పూర్తి చేయకుండానే టోల్ ఫీజు ఎలా వసూలు చేస్తారని బిఎస్‌పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవనూరి సంపత్ కుమార్ అన్నారు. రామగుండం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గోలివాడ ప్రసన్నకుమార్‌తో కలిసి బసంతనగర్ ప్రెస్‌భవన్‌లో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ రహదారి యమలోకానికి రహదారి ఉందని ఆయన అన్నారు. కనీస సౌకర్యాలు లేకుండా జనాలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. మౌళిక వసతులే కాకుండా కౌంటర్లు కూడా సరిపోయేన్ని లేకపోవడంతో ట్రాఫిక్ జామ్ అవుతుందని ఆయన అన్నారు. రాజీవ్ రహదారి వెంబడి సర్వీస్ రోడ్డుల నిర్మాణం అనేది టోల్ ప్లాజా యాజమాన్యం మరిచిపోయిందని ఆయన ఆరోపించారు. బసంతనగర్ రైల్వే బ్రిడ్జీ పనులు ఇంకా పూర్తి కాకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. రామగుండం నియోజక వర్గ ప్రజలు కట్టె టోల్ ట్యాక్స్ డబ్బులతో సిద్ధిపేట టోల్ ప్లాజా బ్రహ్మాండంగా తయారు చేశారని, మరి ఇక్కడెందుకు పక్షపాతం చూపిస్తున్నారని సంపత్ ప్రశ్నించారు. రామగుండం కార్పొరేషన్ ఏరియాలో మూడు ఫ్లైఓవర్లు నిర్మించాల్సి ఉండగా ఆ నిధులను తీసుకెళ్లి గజ్వేల్ ప్రాంతంలో రాజీవ్ రహదారిపై బైపాస్, ఫ్లైఓవర్‌లు నిర్మిస్తున్నారని ఆయన ఆరోపించారు. వారం పది రోజుల్లో టోల్ ప్లాజా యాజమాన్యం



స్పందించి సర్వీస్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని, ఇతర మౌళిక వసతులు అన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్‌చేశారు. లేని పక్షంలో బిఎస్‌పి తరుపున పెద్ద ఎత్తున టోల్‌ప్లాజా వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపడుతామని రామగుండం ఇన్‌ఛార్జి గోలివాడ ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. సమావేశంలో రామగుండం నియోజకవర్గం అధ్యక్షులు కాశిపేట స్వామి, నాయకులు గజ్జెల వంశీ, మనోజ్, ప్రశాంత్ తదితరులున్నారు.

# నామమాత్రపు తనిఖీలు

పాలకుర్తి, ప్రభాతవార్త.

మండలంలోని కన్నాల బోడగుట్ట క్రషర్స్‌లో నిబంధనకు విరుద్ధంగా అక్రమంగా బండరాయి నిల్వలు ఉన్నాయని వార్తలో ప్రచురితమైన కథనం మేరకు పెద్దపల్లి జిల్లా మైనింగ్ అధికారులు గత రెండు రోజుల నుంచి కన్నాల బోడగుట్టలో నామమాత్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. బ్లాస్టింగ్ ఆగిపోయి బోల్డర్ (బండరాయి) లేకపోవడంతో క్రషర్ యాజమానుల్లో కలవరం మొదలయ్యింది. గత నాలుగు నెలల నుంచి నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్‌లకు అనుమతులు లేకునప్పటికీ బండ రాయి నిల్వలను పెద్ద ఎత్తున పోగు చేసుకున్నారు. లక్షల టన్నుల బండరాయిని క్రషర్ యాజమానులు కొంత మంది క్వారీ యాజమానులు రాత్రిళ్లు నిర్వహించిన బ్లాస్టింగ్‌ల ద్వారా బండరాయి సేకరించుకున్నారు. ఈ విషయాన్ని వార్త పత్రికా ప్రచూరించడంతో మైనింగ్ అధికారులు రెండురోజుల నుంచి తనిఖీలు నిర్వహిస్తున్నారు. అయితే అధికారులు నిర్వహిస్తున్న ఈ తనిఖీలు కేవలం నామమాత్రంగా ఉన్నాయి. ఒక్కొక్క క్రషర్‌ల వద్ద వేల టన్నుల కొద్ది ఉన్న బండ రాయి నిల్వలను వందల టన్నులుగా నమోదు చేసుకుంటున్నారు. వందల టన్నుల మేరకు ఉన్న బండరాయిని పదుల సంఖ్యలో నమోదు చేస్తున్నారు. ప్రభుత్వానికి 'ఆదాయం' రాకున్నా పర్వాలేదు కానీ క్రషర్ యాజమానులకు మాత్రం 'ఇబ్బంది' కలగకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారనేటువంటి విమర్శలు స్థానికంగా వినపడుతున్నాయి. హైకోర్టులో జగదీశ్వర్ రావు అనే వ్యక్తి కన్నాల క్వారీలు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని కేసు వేయడంతో కా ్వరీలు మూతపడ్డాయి. ఇదే విషయంపై జిల్లా మైనింగ్ అధికారిని వివరణ కోరగా ఆయన ఇబ్బందికరంగా సమాధానం ఇచ్చారు. వార్తలో ప్రచూరితం అయ్యింది తాను చూడలేదని, మీరు గానీ, మీ ప్రతినిధులు గానీ తమ కార్యాలయానికి వస్తే తగిన సమాచారం ఇస్తామని ఆయన మొక్కుబడిగా సమాధానం ఇచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సభ్యుల నియామకం

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ్ర సెల్ అధ్యక్షులుగా పోతుగల్ గ్రామానికి చెందిన తలారీ నర్సింలు, ఎస్సీ సెల్ జిల్లా కో కన్వీనర్‌గా గూడెం గ్రామానికి చెందిన గంగాధరి రమేష్‌ను నియమిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజ్ నియామక పత్రం అందించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్లబాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమించబడిన వారు పార్టీ విధానాలకు కట్టుబడి ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారని అన్నారు. వారి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అందుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్, నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.



# పెద్దపల్లి వార్త

## అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో ఒకటవ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు గ్రామ సర్పంచ్ నేతికుంట జలపతి అన్నప్రాసన కార్యక్రమాన్ని చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జలపతి మాట్లాడుతూ చిన్నారులు, గర్భవతులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే ఆరోగ్య లక్ష్మి కమిటీని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు విజయ, ఎఎన్ఎం రేణుక, ఆశ కార్యకర్త రేణుక, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## నేడు ఎన్గల్ గ్రామంలో శుద్ధ జల కేంద్రం ప్రారంభం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం శుద్ధ జల కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రతిమ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ప్రతిమ మీ ముంగిట్లో అనే నినాదంతో ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థ, ప్రతి ఫౌండేషన్ మారుమూల గ్రామాలకు అక్కడి ప్రజల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ శుద్ధ జల కేంద్రాన్ని ప్రతిమ ఫౌండేషన్ నిర్వహకులు చెన్నమనేని వికాస్ రావు చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. గ్రామ సర్పంచ్ లింగంపల్లి సత్తయ్య, ఉప సర్పంచ్ పులి మంజూల గ్రామంలో మంచినీటి సమస్య ఇబ్బందులను డాక్టర్ చెన్నమనేని వికాస్ దృష్టికి తీసుకు వెళ్లగా వారి అభ్యర్థన మేరకు ఉచిత మంచి నీటి శుద్ధ కేంద్రాన్ని ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతిమ ఫౌండేషన్ వారు తెలిపారు.

## ఆత్మీయ సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



జిఎం ఇఅండ్ఎం వర్క్‌షాప్స్ ఎన్.నాగేశ్వర్ ఈ నెలాఖరున పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా గురువారం ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని జిఎం ఛాంబర్‌లో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం ఎల్‌వి.సూర్య నారాయణ శాలువాలు కప్పి, జ్ఞాపికను అందించి, ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఎస్ఇ పర్చేజ్ చంద్ర రాజు, డిప్యూటీ మెనేజర్ క్వాలిటీ వెంకట మోహన్ తదితరులున్నారు.

## సర్పంచ్ భర్త మృతి

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండలంలోని బదనకల్ గ్రామ సర్పంచ్ గుర్రపు వెంకటేశ్వరీ భర్త గుర్రపు నారా గౌడ్ అనారోగ్యంతో గురువారం కన్నుమూశారు. అతని అకాల మరణం పట్ల సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కలకొండ కిషన్ రావు, ఎంపిపి జనగామ శరత్ రావు, జడ్పిటిసి గుండం నర్సయ్య, రైతు బంధు మండల అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావుతోపాటు మండల ప్రజాప్రతినిధులు, బదనకల్ గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# మోసపూరిత వాగ్దానాలతో మభ్యపెడుతున్న కెసిఆర్

**- కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు రైతులను, ప్రజలను మోసపూరిత వాగ్దానాలతో మభ్యపెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు కరీంనగర్‌లోని ప్రెస భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. రైతు రుణమాఫీ 99999 రూపాయలు మాఫీతో ఒకరూపాయి తక్కువ ఉండడం వలన ఇరువై లక్షల మంది రైతులు నష్టపోయారని అన్నారు. రైతుబంధు పేరు చెప్పి వాళ్లకు రావల్సిన ట్రాక్టర్లు, పనిముట్లు ఎత్తివేసారని ఆరోపించారు. పావల వడ్డీ కూడా మాఫీ చేయడం లేదని లక్ష రూపాయలు కేవలం వడ్డీకే సరిపోయాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని అన్నారు. రైతుబంధు పదిహేనువేలు, కౌలు రైతుబంధు పదిహేనువేలు, రైతుకూలిబంధు పన్నెండువేలు, ఉపాధి హామీ రైతులకు అనుసందానం చేస్తామని అన్నారు. మహిళలకు ఐదువందల రూపాయలకే సిలెండర్ మ హిళల రుణమాఫీ, విద్యార్థినిలకు ఎలక్ట్రిక్ స్కూటి, మహిళలకు ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయాణం, నిరుద్యోగ యువకులకు రెండు లక్షల ఉద్యోగాల నోటిఫికెషన్ క్యాలెండర్ విడుదల చేస్తామనిఅన్నారు. నిరుద్యోగులకు నాలుగువేల నిరుద్యోగ బృతి ఇస్తామని అన్నారు. కెసిఆర్ 115 మంది ఎమ్మెల్యేలకు టికెట్టు ఇచ్చిన గొప్పలు చెప్పుకుంటున్నారని వాళ్లంతా ఇసుక, లిక్కర్, భూకబ్జాలు చేసేవాళ్లని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు పరుశురాం, చొప్పదండి పట్టణశాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్, మాజీ సర్పంచ్ గుంటి మల్లయ్య, మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ పురం రాజేశం, కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



## ఎమ్మెల్యే సుంకె గెలుపు ఖాయం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి నియోజకవర్గంలో ప్రస్తుత శాసన సభ్యులు బిఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ గెలుపుఖాయమని బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ దీకొండ రమేష్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెపట్టిన సంక్షేమ పథకాలు గడప గడపకు చేరేందుకు ఎమ్మెల్యే చేసిన కృషి మరువలేనిదనిఅన్నారు. ప్రజలమద్దతు బిఆర్ఎస్‌కే ఉందని మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని అన్నారు.

## మహదర్నాను విజయవంతం చేయండి

చొప్పదండి ప్రభాతవార్త:



హైద్రాబాద్‌లో సెప్టెంబర్ 1న యూఏఎస్‌పిసి ఆద్వర్యంలో నిర్వహించే మహదర్నాను విజయవంతం చేయాలని డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల తిరుపతి, జిల్లా కార్యదర్శి సముద్రాల అంజయ్య అన్నారు. ఈ మేరకు చొప్పదండి మండల పరిదిలోని పలు పాఠశాలలో డిటిఎఫ్ సభ్యత్వ నమోదును వారు ప్రారంభించి మాట్లాడారు. విద్యరంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కారించాలని ఉపాధ్యాయుల కొరత ఉన్నందున తక్షణమే వాలింటర్లను నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు జి. శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. రాజు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో మూడ నమ్మకాల నిర్మూలన సాధ్యం

చొప్పదండి ప్రభాతవార్త:



విద్యతోని మూడ నమ్మకాలను సములాంగా నిర్మూలించవచ్చని భారత నాస్తిక సమాజం రాష్ట్ర కో ఆర్డినేటర్ ఉప్పులేటి నరేష్ అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో ప్రిన్సిపాల్ శరత్‌బాబు అద్యక్షతన నిర్వహించిన విద్య అవశ్యకత మూడ నమ్మకాల నిర్మూలన అంశంపై అవగాహాన సదస్సులో మాట్లాడారు. విద్యార్థి దశలో మూడ నమ్మకాలను వీడితే సమాజ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సబితరాణి, ఉపాన్యాసకులు ఐలయ్య, కనుకయ్య, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## అర్చకులకు ఐదు లక్షల ఆరోగ్యబీమా అమలు చేయాలి

చొప్పదండి ప్రభాతవార్త:



దూప దీప నైవేద్య అర్చకులకు ఐదు లక్షల ఆరోగ్యబీమా ఐదు లక్షల ప్రమాదబీమా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌ను రాష్ట్ర దూపదీప నైవేద్య అర్చక సంఘం ఉపాధ్యాక్షులు సింహచలం ప్రభాకారచార్యులు, జిల్లా అద్యక్షులు నాగరాజ్ సంపత్‌కుమారాచార్యులు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిడిఎం చొప్పదండి మండల అధ్యక్షులు సింహచలం మురళీమోహాన చార్యులు, కామోజ్వాల శ్రీనివాస్ శర్మ, జనగామ సత్యనారాయణ, పవన్, కిషోర్, శ్రీపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుంకె ను కలిసిన వెదురుగట్ట గ్రామస్తులు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ కు బిఆర్ఎస్అ దిష్టానం రెండవసారి అసెంబ్లి టికెట్టును కేటాయించడంతో మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామస్తులు ఆయనను ఎమ్మెల్యే నివాసంలో కలిశారు. ఈ సంద ర్బంగా వారు మద్దతును ఆయనకు ప్రకటించారు. రానున్న అసెంబ్లిఎన్నికల్లో సుంకె గెలుపు ఖాయామని అన్నారు.

## పద్మశాలి ప్రతిబా పురస్కార అవార్డుకు దరఖాస్తు చేసుకోవాలి

గంగాధర ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లాలోని పద్మశాలి అఫీషియల్ అండ్ ప్రొఫేషనల్ సంఘం ఆద్వర్యంలో పద్మశాలికి కులానికి చెందిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారఅవార్డు ఇవ్వనున్నట్లు పద్మశాలి జిల్లా అద్యక్షులు సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన పదవ తరగతి బిటెక్ లా సెట్టు, ఎడ్‌సెట్, ఎంబిబిఎస్ అన్ని పోటీ పరీక్షల్లో అత్యధిక ర్యాంకు సాధించిన విద్యార్థులు జిరాక్సు ప్రతులను కరీంనగర్‌లోని వినాయక పోపా భవనంలో సమర్పించాలని తెలిపారు. వచ్చెనెల 9 వ తేది లోపు దరఖాస్తు ఫారాలను సమర్పించాలని కోరారు. దరఖాస్తు ఫారాలు కరీంనగర్‌లోని విద్యార్థి బుక్‌డిపో వినాయక మార్కెట్ దగ్గర కోప భవనంలో లబిస్తాయన్నారు. వచ్చేనెల సెప్టెంబర్ తొమ్మిదవ తేదిన విజేతలకు ప్రతిభ పురస్కార అవార్డు పద్మశాలి వినాయక ఫంక్షన్‌హాల్‌లో ప్రధానం చేపడుతుందని తెలిపారు.

## కరీంనగర్ అసెంబ్లి బరిలో కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:



రానున్న శాసన సభ ఎన్నికల్లో చొప్పదండి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి కరీం నగర్ అసెంబ్లి బరిలో దిగేందుకు సిద్దమయ్యారు. ఈ మేరకు హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌లో కరీంనగర్ అసెంబ్లి స్థానం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటును ఆశిస్తున్నట్లు దరఖాస్తు చేసుకున్నారు. కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రీయశీలక వ్యక్తిగా ఉంటూ ప్రజలతో మమేకమై ఉన్నారు. గతంలో చొప్పదండి సింగిల్ విండో చైర్మెన్‌గా ఎన్నికయ్యారు. తెలంగాణ ఉద్యమంలో క్రీయశీలకంగా పనిచేసిన తెలంగాణను ఇచ్చే సత్తా కెవలం కాంగ్రెస్ పార్టీకే ఉందని అప్పటి టిఆర్ఎస్‌పార్టీకి ఆయన రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటి నుండి నేటివరకు క్రీయశీలక వ్యవహారాలలో ఆయన గట్టిపాత్రను పోషిస్తున్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు అదిష్టానానికి దరఖాస్తు చేసుకున్నారు.

## అంబేద్కర్ కార్యవర్గానికి ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో నూతనంగా ఎన్నుకోబడిన అంబెద్కర్ యువజన సంఘం కార్యవర్గాన్ని జిల్లా రైతుబంధు సభ్యులు మచ్చ రమేష్ ఘనంగా సన్మానించారు. ఈమేరకు అద్యక్షులు సోమిడి శ్రీనివాస్ ఉపాధ్యాక్షులు బాసం కనుకయ్య ప్రధాన కార్యదర్శి జన్నారం సంజీవ్, కోశాధికారి మొదుంపల్లి రమేష్, సంయుక్త కార్యదర్శి చిలుముల మహేష్, సాంస్కృతిక కార్యదర్శి మొదుంపల్లి విజయ్, ప్రచార కార్యదర్శి మొదుంపల్లి శివయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటి డైరెక్టర్ వడ్లూరి భూమయ్య, నాయకులు సిపెల్లి గంగయ్య, పూసాల మహేష్, కనమల్ల రాజశేఖర్, దామెర మధుసుదన్ రెడ్డి, మొదుంపల్లి అంజయ్య, మొదుంపల్లి విజయ్, దొంత శ్రీదర్, జాతర్ల రత్నాకర్,దీకొండ లక్ష్మణ్, బాసం శంకరయ్య పాల్గొన్నారు.



# తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను ఖాతాదారులు వినియోగించుకోవాలి

**- బ్యాంకు చైర్మన్ శోభ**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకుశాఖను బ్యాంకు చైర్మన్ వై.శోభ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఖాతాదారులకు సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంకు యొక్క సేవలను ఖాతాదారులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని, బ్యాంకు ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాలు, సామాజిక భద్రత పథకాలను, ఎపివై, పిఎంజేజేబివై, పిఎంఎస్బివై ఖాతాదారుడు వారి కుటుంబ సభ్యులు విధిగా తీసుకోవాలని సూచించారు. అన్ని వాణిజ్య బ్యాంకులతో సమానంగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను అందిస్తోందని తెలిపారు. శాఖ నిర్వహణ విషయంలో బ్యాంకు సిబ్బందిని ఆమె అభినందించారు. అనంతరం బ్యాంకు సిబ్బంది ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ బ్యాంకు మేనేజర్ సుశాంత్ కుమార్, ప్రాంతీయ వ్యాపార కార్యాలయ



సిబ్బంది అప్పారావు, శ్రీనివాస్, ఎస్బిఐ లైఫ్ ఏరియా మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, బ్యాంకు మేనేజర్ దేవేందర్, సిబ్బంది రజిత, యశ్వంత్, నందిని, వినోద్, రజిత, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌సి కమిటీని ప్రకటిస్తూ తక్షణమే ఐఆర్‌ను ఇవ్వాలి...

**- ఎస్టీయు మండల అధ్యక్షులు కొక్కొండ సత్యనారాయణ**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని తంగళపల్లి, తాడూరు, బద్దెనపల్లి, మండేపల్లి, ఒబులాపూర్, జిల్లెల్ల, చిన్నలింగాపూర్, అంకుసాపూర్ తదితర పాఠశాలల్లో ఎస్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రేవోజు సదానందం పాల్గొని మాట్లాడారు. టీచర్ల బదలీల నోటిఫికేషన్ గత విద్యా సంవత్సరంలో వెలువడిన నేటికీ కోర్టులో ప్రభుత్వం నాన్చుడు ధోరణిని అవలంభిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే చిత్తశుద్దితో ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులను చేపట్టుటకు చొరవ చూపాలన్నారు. సిపిఎస్‌ను వెంటనే రద్దు చేస్తూ పాత పెన్షన్ విదానాన్ని అమలు చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న పిఆర్సి ఏరియర్స్, మెడికల్ బిల్లులు,




టిఎస్‌జిఎల్ఐ తదితర అన్ని రకాల పెండింగ్ బిల్లులను తక్షనమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తిరుపతి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ, రామచంద్రం, ఆర్థిక కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిది

**- ఎంపీపీ పడగల మానస**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండలంలోని పద్మనగర్‌లో గ్రామశాఖ అధ్యక్షుడు మంగళపల్లి యాదగిరి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఎంపీపీ పడగల మానస చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముదారి పోచయ్య, బిఆర్ఎస్ నాయకులు సిలివేరి నర్సయ్య, పడగల రాజు, మోర నిర్మల, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌ను ఘనంగా సత్కరించిన జడ్పిటిసి మంజుల

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



కొత్తగా నియామకమైన సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పూస పల్లి సరస్వతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సద్ద రోజా, బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు మోర నిర్మలను తంగళపల్లి మండల జడ్పీటీసీ పూర్మాని మంజుల లింగారెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కోసం మొదటి నుంచి కష్టపడుతున్న పూసపల్లి సరస్వతికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రావడం సంతోషకరమన్నారు. బిఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులను గుర్తించి పదవులను ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ నాయకుల ఒత్తిడితోనే అక్రమ అరెస్టులు..

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుల్లెల పవన్**

*తిమ్మాపూర్ ప్రభాత వార్త:*



బిఆర్ఎస్‌నాయకుల ఒత్తిడితోనే బిజేపి నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పుల్లెల పవన్ కుమార్ ఆరోపించారు.బిజేపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జరుగుతున్న నిరసన కార్యక్రమాలలో భాగంగా గురువారం మంత్రి గంగుల కమలాకర్ ఇంటి ముట్టడికి వెళ్లుతున్న తిమ్మాపూర్ మండల బిజేపి కార్యకర్తలను ఎల్ఎండిపోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు .విషయం తెలుసుకొని పరామర్శించారు.ఈ సందర్భంగా డా.పవన్‌కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ నిరసనలు చేయడం ప్రజల హక్కని పేర్కొన్నారు.అనంతరం మానకొండూర్ నియోజక వర్గ నాయకులు సొల్లు అజయ్ వర్మ మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో బిజేపి ధికారంలోకి వస్తుందని అన్నారు.మండల అద్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,జిల్లా కార్యవర్గ సభ్యులు మావురపు సంపత్,బూట్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్,గొట్టి ముక్కల తిరుపతి రెడ్డి,మండల ఉపాద్యక్షులు పబ్బ తిరుపతి,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్,కార్యవర్గ సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,బిజేవైయం మండల అద్యక్షులు గడ్డం అరుణ్‌కుమార్,రేగూరి సుగుణాకర్ తదితరులు అరెస్టు అయ్యారు.

వేములవాడ వార్త

# రాజన్నను దర్శించుకున్న తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్మెన్ శోభ

*వేములవాడ ప్రభాతవార్త:*



వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామిని గురువారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్మెన్ శోభ దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించుకుని గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# విద్యార్థుల్లో సురక్షిత వాతావరణాన్ని కల్పించేందుకే చెలిమి కార్యక్రమం

*వేములవాడ ప్రభాతవార్త:.*



విద్యార్థులకు సురక్షిత వాతావరణం కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం చెలిమి కార్యక్రమాన్ని పట్టిందని కళాశాల ప్రిన్సిపాల్ సుహాసిని అన్నారు. చెలిమి పోస్టర్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వారంలో ఒకరోజు 6,7వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక క్లాసులను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థి కల్పతరువు క్లాస్ తరగతులు ప్రారంభం

*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*



వేములవాడ పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో కళాతపస్వి యెల్లా పోశెట్టి చేతుల మీదుగా విద్యార్థి కల్ప తరువు క్లాస్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహించబడతాయని ప్రిన్సిపాల్ నాదముల రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారాల దేవయ్య, శిశుమందిర్ ప్రధానాచార్యులు చిలుక గట్టు, రాములు, సావనపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ కులానికి అన్యాయం చేసిన బిఆర్ఎస్ పార్టీ

మంథని - ప్రభాతవార్త




ఇటీవల బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన 115 అసెంబ్లీ సీట్లలో ఒక్కసీటు కూడ ముదిరాజ్ కులస్తులకు కేటాయించక పోవటం పట్ల బిఆర్ఎస్ పార్టీ ముదిరాజ్ కులానికి అన్యాయం చేసిందని ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ ఇంఛార్జీ అట్టెం రమేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ జెండాలు మోసిన ముదిరాజ్ కులస్తుల్లో ఒక్కరికి కూడ టికెట్ కేటాయించకపోవటం శోచనీయమన్నారు. బిఆర్ఎస్ పార్టీ రెండు సార్లు ముదిరాజ్ కులస్థుల సహాకారంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 20 నియోజకవర్గాల్లో ముదిరాజ్ కులస్థుల ఓట్లు కీలకంగా ఉన్నాయని 40స్థానాల్లో బిసి కులాలను కలుపుకుంటే 30 నియోజకవర్గాల్లో గెలుపు ఓటములు డిసైడ్ చేసే చేస్తామన్నారు. ముదిరాజ్ కులానికి బిఆర్ఎస్ పార్టీ చేసిన అన్యాయాన్ని తాము సహించలేకపోతున్నామని బి ఆర్ఎస్ పార్టీలో ఉన్న ముదిరాజ్‌లందరు పార్టీకి రాజీనామా చేయటానికి సిద్దంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మంథని మండల కన్వీనర్ ఊదరి మల్లేశ్, రామగిరి మండల కన్వీనర్ ఓదెలు, సాగర్ల తిరుపతి, మల్లయ్య సాదువుల తిరుపతి, ఊదరి నాగరాజు, గంగుల శంకర్, రాచకొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

మంథని - ప్రభాతవార్త



మంథని డివిజన్‌లోని ముత్తారం మండలానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు గురువారం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు యాదవసంఘం అధ్యక్షుడు జంగా సమ్మయ్యయాదవ్, ముదిరాజ్ సంఘం చైర్మన్ మూగ సంపత్ ముదిరాజ్, కలవేన సదయ్య ముదిరాజ్, అలవేన తిరుపతి ముదిరాజ్, మూగ రాజేషంతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ముత్తారం సర్పంచ్ తూటి రజిత, ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రయాన్-3 విజయంపై మాతృశ్రీ పాఠశాల విద్యార్థుల ర్యాలీ

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

చంద్రయాన్-3 విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని మాతృశ్రీ హై స్కూల్ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి రాకెట్ గుర్తులో విన్యాసాలు గురువారం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ దక్షిణ ధృవంపై విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా అడుగుపెట్టడంతో భారతదేశం మొదటి స్థానంలో నిలిచిందని దేశ ప్రజలందరికి శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రయాన్-3 విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలోని యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలకతీతంగా గ్రామంలో బుధవారం రాత్రి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చంద్రుడి ఉపరితలం దక్షిణధృవంపై విక్రమ్ ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ కావడం అంతరిక్ష రంగంలో భారతదేశం నూతన చరిత్ర సృష్టించిందని జాబిల్లి దక్షిణ ధృవం పై అడుగు పెట్టిన తొలిదేశంగా రికార్డ్ సృష్టించడం అభినందనీయమని తెలిపారు. కాగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల చిట్టాపూర్‌లో ఇస్రో అని ఇంగ్లీష్ అక్షరాల ఆకారంలో కూర్చుని విద్యార్థులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయికుమార్, ప్యాక్స్ చైర్మెన్ మోహన్‌రెడ్డి, విష్ణువర్ధన్ రాజు, నూతన లక్ష్మీనారాయణ, కట్కం జనార్దన్, దికొండ శ్రీధర్, దువ్వ నవీన్, సత్యనారాయణ, సంతోష్, గోవర్ధన్, శ్రీలత, సుమలత, దివ్య, పాల్గొన్నారు.



## మెగా ప్లాంటేషన్‌ను విజయవంతం చేయాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఈనెల 26 తారీఖున జరుగు మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర్ అధికారులు ఆదేశించా రు. గురువారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ చాంబర్లో మున్సిపాలిటీ అవెన్యూ ప్లాంటేషన్, మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వివిధ సమస్యలపై మున్సిపల్ కమిషనర్స్‌తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవెన్యూ ప్లాంటేషన్ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని ఈనెల 26న జరగబోవు మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని పండగ వాతావరణం నిర్వహించడానికి గుంతలు తవ్వి ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించే విధంగా చర్యలు చేపట్టా లన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సమస్యలపై చర్చిస్తూ ప్రతివారం సమావేశ నిర్వహించుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంతోష్‌కుమార్, అనిల్‌బాబు, రాజేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తేవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

చాలా ఏళ్ళ క్రితం నిర్మితమై శిథిలావస్థకు చేరుకుంటున్న ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తెస్తామంటున్న తెలంగాణ ప్రభుత్వం ఆచరించడంలో పూర్తిగా విఫలమైందని రాష్ట్ర కాంగ్రెస్ బిసి మహిళ లీడర్, మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి జ్యోత్స్న ధ్వజమెత్తారు. గురువారం ఆమె హైదరాబాద్ నుండి మెట్‌పల్లిలోని స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల సర్కార్ బడులను కొమొరెడ్డి కరం చందర్ సందర్శించినప్పుడు పాఠశాలల పరిస్థితులు అక్కడి నిర్వహణ తీరును చూసి చలించిపోయారాని, ప్రైవేట్ పాఠశాలల్లో చదివిపించే ఆర్థికస్థోమత లేని నిరుపేద తల్లిద ండ్రులు సర్కార్ బళ్ళను నమ్ముకుని వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తే అక్కడ విద్యాబోధన దేవుడెరుగునని కనీస సదుపాయాలు లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారాని ఆవేదన వ్యక్తం చేశారు. మన ఊరు మన బడడి పథకం కింద సర్కార్ బళ్ళను సుందరంగా తీర్చిదిద్దుతామని చెప్పుకుంటున్న ప్రభుత్వం విద్యుత్ సరఫరా లేక విద్యార్థులు టీచర్లు ఇబ్బంది పడాల్సి వస్తుందని కోరుట్ల నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలలే ఇందుకు నిదర్శనమని తెలిపారు. గత విద్యా సంవత్సరం చివరి దశలో మెట్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలను కొమొరెడ్డి కరంచంద్ సందర్శించినప్పుడు అక్కడి పాఠశాలల దుస్థితి చూసి చలించి పోయిన కరంచంద్ అక్కడికక్కడే రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబిత ఇంద్రరెడ్డితో మాట్లాడి పాఠశాలల నిర్వహణ తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశారని అలాగే అక్కడి తరగతి గదుల్లో పనికి రాకుండా ఉన్న బ్లాక్‌బోర్డుల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేసి గడ్డి మొక్కలతో అపరిశుభ్రంగా ఉన్న పాఠశాలలను మున్సిపల్ సిబ్బంది చే శుభ్రం చేయించారాని, నీటి వసతు ఏర్పాటు చేశారాని గుర్తుకు చేశారు. తాను, తన భర్త కొమొరెడ్డి రాములు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గంలోని పల్లెలు, తండాలు మొదలుకుని మున్సిపల్ పట్టణాల వరకు ప్రభుత్వ పాఠశాలల నిర్వహణపై ప్రత్యేకదృష్టి సారించి బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశామని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ తీరుపై విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారాని నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల దుస్థితిపై, పాఠశాలల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన సౌకర్యాలు కల్పించాలిన కోరారు.

## తెలంగాణ టాక్స్ ప్రాక్టీషనర్స్ అధ్యక్షుడు నగేష్‌కు ఘనసన్మానం



మంథని - ప్రభాతవార్త

తెలంగాణ టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు మంథని కి చెందిన రంగి నగేష్‌కు గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర వ్యాప్త సభ్యులు గండపెండేరం తొడిగి గజమాలతో ఘనంగా సన్మానం చేశారు. తెలంగాణ టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోషియేషన్ అధ్యక్షునిగా 4 సంవత్సరాలు కొనసాగి తన పదవికాలం ముగిసిన సందర్భంగా టాక్స్ ప్రాక్టీషనర్స్ రాష్ట్రవ్యాప్త సభ్యులు ఘనంగా సన్మానించారు. గత నాలుగు సంవత్సరాల నుండి టాక్స్ ప్రాక్టీషనర్స్ సంఘాన్ని అన్నివిధాలుగా ముందుకు తీసుకెళ్లటానికి నగేష్ చేసిన కృషిని పలువురు కొనియాడారు. ఇదే స్ఫూర్తితో ఈ అసోషియేషన్‌ను నూతన పాలకవర్గం ముందుకు తీసుకెళ్లాలని వారు కోరారు. నగేష్ అధ్యర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించి జిఎస్‌టి చట్టంలో వస్తున్న అనేక మార్పులు చేర్పులపైన పలు సమావేశాలు ద్వార అనేక మందిని చైతన్యపర్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ అప్పిలేట్ ట్రిబ్యునల్ గౌరవశాఖ సభ్యులు సీతాలక్ష్మి, సంఘం సీనియర్ సభ్యులు ప్రధాన సలహాదారుడు పీవీ సుబ్బారావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రాబోతుంది-అస్సాం బీజేపీ ఎమ్మెల్యే కలిత

మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 24 :



దేశ ప్రధాని నరేంద్రమోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధితో రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాబోతుందని అస్సాం రాష్ట్ర బీజేపీ ఎమ్మెల్యే కలిత అన్నారు. గురువారం మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో మానకొండూర్ రైతుప్రగతి సహకార సంఘంలో సభ్యత్వం నమోదు కార్యక్రమం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అస్సాం రాష్ట్ర బీజేపీ ఎమ్మెల్యే కలిత పాల్గొని మాట్లాడుతూ ఎఫ్‌పిఓ ద్వారా రైతులకు రానున్న రోజులలో చాల ఉపయోగాలు ఉన్నాయని దీనిద్వారా దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా రైతులు లాభాలు ఆర్జించవచ్చు అన్నారు. సబ్కా సాత్ సబ్కా వికాస్ నినాదంతో దేశ ప్రధాని నరేంద్రమోడీ దేశ ప్రజల కోసం పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం నాగరాజు, చైర్మన్ పాకాల జితేందర్‌రెడ్డి, లింగాపూర్ డైరెక్టర్ తాళ్ల శేఖర్, బీజేపీ మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డ , రైతులు పాల్గొన్నారు.

## మానకొండూర్‌లో బీజేపీ నాయకులు అరెస్టు

మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 24 :



మండల బీజేపీ నాయకులను రాష్ట్ర మంత్రి కార్యాలయం ముట్టడికి వెళ్లకుండా గురువారం పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, దళితులకు 3ఎకరాలు భూమి ఎన్నో హామీలు ఇచ్చి నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని, హామీలను వెంటనే అమలు చేయాలని నిరసిస్తూ భారతీయ జనతాపార్టీ జిల్లా శాఖ పిలుపు మేరకు రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ కార్యాలయం ముట్టడికి వెళ్లకుండా బీజేపీ మానకొండూర్ మండల నాయకులను పోలీసులు అరెస్టుచేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ తెలిపారు. అరెస్టు అయిన వారిలో బీజేపీ జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి, జిల్లా కార్యవర్గ సభ్యుడు రావుల శంకరాచారి, ఓబీసీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బొంగోని శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మణాచారి, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బోల్ల శ్రీరాములు బీజేవైఎం మండల అధ్యక్షుడు బాషాబోయిన ప్రదీప్‌యాదవ్, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు అడప రవి, ఓబీసీ మోర్చా మండల కార్యదర్శి ఆసరి రమేష్‌యాదవ్, నాయకులు బొడ్డు సాయిలు, కృష్ణ, బొంగోని సతీష్ ఉన్నారు.

# వెంటనే సింగరేణి కార్మికులకు చెల్లించాల్సిన ఏరియర్స్ చెల్లించాలి

**- ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి యాజమాన్యం కార్మికులకు చెల్లించాల్సిన ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1వ గనిపై ఫిట్ కార్యదర్శి జనగామ రాజేశం ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై



మాట్లాడారు. కోల్ ఇండియాలో మాదిరిగా సెప్టెంబర్‌లో రావాల్సిన ఏరియర్స్‌పౌఐ ఇప్పటి వరకు టిబిజికెఎస్ ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. సింగరేణి కార్మికులకు రావాల్సిన లాభాల వాటా ఉసే ఎత్తడం లేదని అన్నారు. దీనిపై కార్మికులు ఆలోచన చేయాలని, గనులపై గుర్తింపు సంఘంగా చెప్పుకుంటున్న టిబిజికెఎస్ నేతలను ప్రశ్నించాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సదానందం, నర్సింహా రెడ్డి, ధర్మపురి, వికాస్ కుమార్ యాదవ్, ఎట్టం క్రిష్ణ, సమ్మయ్య, స్వప్న, శ్రీనివాస్; సాగర్, జగన్మోహన్, మహేష్‌బాబు, ఆంజనేయులు, తాళ్ల కుమార్, చారి, గణపతి దామోదర్, కుమారస్వామి, రమేష్, ప్రసాద్, వరుణ్, సుకుమార్ తదితరులున్నారు.

## ఆది పెరమాండ్ల దేవస్థానం అభివృద్ధికి టిటిడి నిధుల మంజూరు

మల్యాల,ప్రభాతవార్త :



తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో మల్యాల మండలం ముత్యంపేట గ్రామ పరిధిలోని ఆది పెరుమాండ్ల దేవస్థానం అభివృద్ధికి నిధులు మంజూరు అయినట్లు సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి జెడ్పిటిసి రామ్‌మోహన్‌రావు తెలిపారు. ఈ మేరకు గురువారం రోజు ఆది పెరమాండ్ల దేవస్థానం తిథిచే పరిశీలకులు రంగనాథం పరిశీలనకు వచ్చి ఆలయంలో ఉన్న స్థలం ఆవరణ అవసరమైన రూపకల్పనకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సహకారం వల్ల ఆలయ అభివృద్ధికి రూ.10 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండబత్తిని త్రినాథ్, వార్డు సభ్యులు నర్సయ్య, నరసింహారెడ్డి మాధవరెడ్డి స్వామిరెడ్డి పాల్గొన్నారు

## బిజెపి ర్రాష్ట కౌన్సిల్ సభ్యులుగా తిరుపతి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పడాల తిరుపతిని నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి ఉత్తర్వుల జారీ చేశారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో బిజెపి బలోపేతానికి కృషి చేస్తున్న తిరుపతి సేవలు రాష్ట్ర పరిధిలో అవసరమని భావించిన రాష్ట్ర పార్టీ ఈ నియమకాన్ని చేపట్టినట్లు తిరుపతి పేర్కొన్నారు. తన నియామకానికి కృషిచేసిన ఎంపి అర్వింద్, జిల్లా అధ్య క్షులు పైడిపల్లి సత్యనారాయణరావులకు ఈ సందర్భంగా తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు..

## వాటర్ పైప్‌లైన్‌ను ప్రారంభించిన కార్పొరేటర్

గోదావరిఖని, ప్రభాతవార్త

రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్ కృష్ణ నగర్, భగత్‌సింగ్ నగర్, 5వ ఇంక్లయిన్ కాలనీలో నీటి సమస్య పరిష్కారం కోసం మేయర్, నగర కమీషనర్ సహకారంతో 5లక్షల జనరల్ ఫండ్ నిధులతో కృష్ణానగర్ నుంచి 5వ ఇంక్లయిన్ ఏరియా వరకు 250 హెచ్‌డి లైన్, 150డిఐ లైన్‌కు ఇంటర్ కనెక్షన్స్ కల్పడం, వాట్స్ పెట్టించడం తదితర పనులను గురువారం కార్పొరేటర్ పెద్దెలిల తేజశ్వి ప్రకాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో గుడికందుల రవి, కాశిట్టి శివ, డీలర్ తిరుపతి, బొమ్మ ప్రభాకర్ గౌడ్, శ్రీహరి గౌడ్, దాసరి కొమురమ్మ, బొమ్మ రాజేశం, బండ విజయ్, ములుకుంట్ల మౌనిక, పాదం రాజమౌళి, శంకుతల, పొన్నం విజయ, భాగ్య తదితరులున్నారు.

## డిఆర్డీఏ పిడిగా నరేష్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో డిఆర్డీఏగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన అడిషనల్ డిఆర్డీఏ నరేష్‌ను జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. వారి వెంట జెడ్పి సీఈవో రామానుజాచార్యులు ఉన్నారు.

## ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన అండర్ వాటర్ టన్నెల్ ఫిస్ మ్యూజియం, ఎగ్జిబిషన్‌ను బుధవారం రాత్రి రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలు మానసికోల్లాసం, ప్రశాంతత కోసం కుటుంబ సమేతంగా సందర్శించాలని అన్నారు. నిర్వహకులు ఎండి.అస్లాం మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా సందర్శకుల మనసు దోచుకునే విధంగా అండర్ వాటర్ టన్నల్ ఫిష్ మ్యూజియం ఏర ఆపటు చేసామని, అందులో 500 రకాల ప్రత్యేకమైన చేపల ప్రదర్శన ఉంటుందని, 150 అడుగుల చేపల ముఖ ద్వారా ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, ఆర్జీ1 జిఎం చింతల శ్రీనివాస్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## వార్షిక ప్రణాళిక కమిటీ సమీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో కార్పొరేటర్ ఐఅండ్‌పిఎం జిఎం రవి కుమార్, ఏరియా జిఎం చింతల శ్రీనివాస్‌లు గురువారం వార్షిక ప్రణాళిక కమిటీ సమీక్ష సమావేశాన్ని చేపట్టారు. ఆర్జీ 1 ఏరియాలో వివిధ డిపార్ట్‌మెంట్ అధికారులతో 2024-25కు సంబంధించిన వార్షిక ప్రణాళిక, వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలపై సమీక్షించారు. సమావేశంలో అధికారులు రాంమ్మూర్తి, రాంమోహన్, చిలుక శ్రీనివాస్, మదన్ మోహన్, ఇతర అధికారులు ఆంజనేయులు, రాజం, బాలసుబ్రహ్మణ్యం, ప్రభాకర్, రామారావు, చక్రవర్తి, రామక్రిష్ణ, నటరాజ్, వసంత్ కుమార్ తదితరులున్నారు.

## బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు కాల్వ సాయికుమార్

మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 24 : మానకొండూర్ మండల బీజేవైఎం ఉపాధ్యక్షుడిగా మండలంలోని దేవంపల్లి గ్రామానికి చెందిన కాల్వ సాయికుమార్‌ను నియమిస్తున్నట్లు బీజేవైఎం మండల అధ్యక్షుడు భాషాబోయిన ప్రదీప్‌యాదవ్ ఉత్తర్వులు బధవారం జారీ చేశారు. నా నియామకానికి సహకరించిన మండల అధ్యక్షుడు ప్రవీణ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు ప్రదీప్‌యాదవ్, మండల నాయకులకు సాయికుమార్ కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రా పాక ప్రవీణ్,, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్య క్షుడు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మణాచారి, ఆసరి రమేష్‌యాదవ్, సతీష్, రేణిగుంట సాగర్ పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త



## ప్రీ-స్కూల్ విద్య సక్రమంగా షెడ్యూల్ ప్రకారం అందించాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ప్రీ-స్కూల్ విద్య సక్రమంగా షెడ్యూల్ ప్రకారం అందించాలని అంగన్వాడీ టీచర్లందరూ సమయపాలన పాటించాలని జిల్లా సంక్షేమ అధికారి డా.బి.నరేష్ పేర్కొన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు జగిత్యాల పరిధిలోని జగిత్యాల పట్టణం, అర్బన్, రూరల్, రాయికల్ మండలంలోని అంగన్వాడీ టీచర్లకు గురువారం స్థానిక ఎల్‌జి గార్డెన్‌లో ప్రాజెక్టు స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి నరేష్ పాల్గొని అంగన్వాడీ కేంద్రంలో ప్రీ-స్కూల్ విద్య సక్రమంగా షెడ్యూల్ ప్రకారం అందించాలని, అంగన్వాడీ టీచర్లందరూ సమయపాలన పాటించాలని సూచించారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ టీచర్లకు పనిభారం తగ్గించుటకు గాను అంగన్వాడీ సేవలు పటిష్టంగా అందించుటకు గాను రూపొందించిన పోషణ్ ట్రాకర్, ఎన్‌హెచ్‌టిఎస్ అప్లికేషన్‌లో కేంద్రమును హాజరైన తల్లులు, పిల్లల వివరాలు, పోషకాహారం వినియోగం ప్రతిరోజు ,ప్రతినెల పిల్లల బరువు, ఎత్తులు తీసి గ్రోత్ మానిటరింగ్ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తగుచర్యలు తీసుకోబడునని సూచించారు. లోప పోషణతో ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోని పిల్లలలోని పోషణ నివారించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని యం.వీరలక్ష్మి, సూపర్వైజర్లు పద్మావతి, స్వరూపరాణి, భాగ్యలక్ష్మి, లావణ్య, రాధ, టైపిస్ట్ జీవన్, పోషణ్ అభియాన్, జిల్లాకో ఆర్డినేటర్ వి.మధుకుమార్, బ్లాక్ కో ఆర్డినేటర్ ఎం.శ్రీధర్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ గద్దె దిగడం ఖాయం

చిగురుమామిడి, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ప్రవస్ యోజనలో భాగంగా గురువారం రోజున చిగురుమామిడి మండలానికి ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుండి మొహాలీ నియోజికవర్గ ఎమ్మెల్యే శశాంక్ త్రివేది వికాస్ తిర్దులో భాగంగా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన సీఆర్‌ఎఫ్ నిధుల ద్వారా ఇందుర్తి నుండి, గాగిరెడ్డిపల్లి హుస్నాబాద్ వరకు 39 కోట్ల రూపాయలతో జరుగుతున్న డబుల్ రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం వారు పార్టీ నిర్మాణంపై బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలతో ముఖాముఖి మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో కేసీఆర్‌ను గద్దె దించటానికి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని, కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకాన్ని బూత్ స్థాయిలో వెళ్ళి ప్రచారం చెయ్యాలని కోరారు. కేసీఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చెయ్యలేదని వాటి గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, బొమ్మ శ్రీరాం చక్రవర్తి, జన్నపురెడ్డి సురెందర్‌రెడ్డి, హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, జనగామ వేణుగోపాల్, హన్మకొండ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్, ఇందుర్తి ఎంపిటీసీ కోమటిరెడ్డి చంద్రకళ, బీజేపీ చిగురుమామిడి మండల అధ్యక్షులు దుడ్డెల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యాల మురళి మనోహర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని సతీష్, మండల ప్రధాన కార్యదర్శులు పైడిపెల్లి శ్రీనివాస్, పోలోజు సంతోష్, ఉపాధ్యక్షులు బోయిన వంశీ, కంది శంకర్, బుదార్థి మహేందర్, పెంథోట రఘు, నాయకులు గరదాసు సతీష్, గూళ్ళ కిష్టయ్య, బుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు పథకం యూనిట్లను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలి





## - వ్యాపారాలను విస్తరించినప్పుడే ఆర్థిక వృద్ధిని సాధించగలం

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ బి. గోపి

**జమ్మికుంట, ప్రభాత వార్త:** దళిత బంధు ద్వారా ప్రారంభించిన వ్యాపారాలను ఎప్పటికప్పుడు విస్తరింపజేసినప్పుడే వ్యాపారవృద్ధిని సాధించగలమని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి. గోపి తెలిపారు. గురువారం జమ్మికుంట మండలంలో దళిత బంధు లబ్ధిదారులు ప్రారంభించిన యూనిట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ బి. గోపి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... దళిత బంధు పథకం ద్వారా లబ్ధి పొంది ప్రారంభించిన యూనిట్ల ద్వారా జరిగే ఉత్పత్తులు కేవలం జిల్లా వరకే పరిమితం చేయకుండా రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింపజేయాలని అప్పుడే వ్యాపార వృద్ధి జరిగి ఆర్థిక ఫలితాలను సాధించగలుగుతామని తెలిపారు. వ్యాపారాన్ని విస్తరింపజేయడంలో మరికొంత మందితో అనుసంధానం కావాలని, మార్కెట్ కు అనుగుణంగా వ్యాపార వృద్ధికి అవసరమైన మార్పులను చేపట్టాలని సూచించారు. జూట్ బ్యాగులను ప్రోత్సహించేలా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా హుజురాబాద్ నియోజకవర్గంలోని దుకాణాల యజమానులతో సమావేశాలను ఏర్పాటు చేయాలని హుజురాబాద్ ఆర్డివోను ఆదేశించారు. వ్యాపార వృద్ధిలో మా వంతు సహకారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. బృందంగా ఏర్పడి నిర్వహించే వ్యాపార కార్యకలాపాలు సజావుగా జరిగేలా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. లబ్ధిదారులు దళిత బంధు పథకాన్ని ప్రారంభించడానికి పూర్వం, ప్రారంభించిన తర్వాత కలిగిన మార్పులు, యూనిట్ ల ఏర్పాటు, పెట్టుబడి, వచ్చేలాభం, ముడిసరుకు కొనుగోలు తదితర విషయాలను గురించి లబ్ధిదారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డివో రాజురెడ్డి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట ఎంపిడివో కల్పన, జమ్మికుంట తహశీల్దార్ రజని, ఎస్సి కార్పోరేషన్ అధికారులు సురేష్, నాగార్జున ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆర్జీ 2 ఏరియాలో ఆన్యువల్ ప్లాన్ కమిటీ సమీక్ష



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్వి.సూర్య నారాయణ, ఆన్యువల్ ప్లాన్ కమిటీ కన్వీనర్ జిఎం కార్పొరేట్ ఐఅండ్‌పిఎం అండ్ ఆన్యువల్ ప్లాన్ కమిటీ అధ్యక్షులు ఎ.రవి కుమార్ జిఎం కార్యాలయంలో గురువారం ముఖ్య అధికారులతో సమీక్షించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను, బొగ్గ నాణ్యత, ఉత్పత్తి సాధించేందుకు అవసరమయ్యే యంత్రాలు, పరికరాలు, కావాల్సిన స్పేర్ పార్ట్సల గురించి కూడా క్షుణ్ణంగా చర్చించారు. సమావేశంలో ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, వికెపి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం సివిల్ ధనుజంయ, ప్రాజెక్ట్ ఇంజనీర్ విజయ్ కుమార్, టార్గెట్ కమిటీ సభ్యులు డివి. రామారావు, బి.చక్రవర్తి, రామక్రిష్ణ, నటరాజ్ తదితరులున్నారు.

# పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్

## - బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేసి వారిపై జరిమానా విధించాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** పొగాకు ఉత్పత్తులను వాడకాన్ని జిల్లాలో నియంత్రించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వంహించాలని జిల్లా అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. గురువారం సమీకృత కార్యలయాంలో జాతీయ పొగాకు ఉత్పత్తుల నియంత్రణ.సిగరేట్స్,టొబాకో యాక్ట్ 2003ను అనుసరించి జిల్లా స్థాయి సయన్వయ కమిటి సమావేశం జిల్లా అదనపు కలెక్టర్ సతప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పొగాకు ఉత్పత్తుల నియంత్రణ పకడ్బందిగా అమలు చేయాలని అన్నానరు. పొగాకు ఉత్పత్తుల వాడకం వలన కలిగే అనార్థల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ కార్యలయలు,విద్యా సంస్థలలో పొగాకు వాడకం ధూమపానం వల్ల వచ్చే వ్యాధులపై గొడ పత్రికలు కరపత్రాలు ప్రత్యేక సమావేశాలు నిర్వంహించాలని అన్నారు. పొగాకు బీడి కార్మికులకు అనారగ్యోం బారిన పడే అవకాశం ఉన్న దృష్ట్య వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. భారత దేశంలో అమలులో ఉన్న పొగాకు నియంత్రణ



చట్ట ప్రకారం బహిరంగ ప్రదేశాలలో ఆఫీసులలో పోగ తాగడం నేరమని అన్నారు. జిల్లాలో తప్పని సరిగా అమలు చేమయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్‌వో సుమన్ డిప్యూటి డిఎంహెచ్‌వో రజిత, కార్మిక అధికారి రఫీ, డిపిఆర్‌వో మామిండ్ల దశరథం తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా కేసులలో పరిశోధన ఉండాలి

## - జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రతి కేసులో పారదర్శకంగా పకడ్బందిగా విచారణ చేపట్టి నేరస్తులకు శిక్ష పడేవిధంగా కృషి చేయాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అధికారులకు సూచించారు.గురువారవం జిల్లా పోలీస్ కార్యాలయంలో పెండింగ్ ఉన్న అండర్ ఇన్వెస్టివెంట్ కేసులలో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ కేసులలో సమగ్ర విచారణ చేపడుతూ నిందుతులకు శిక్ష పడే విదంగా చేసి బాధితులకు అన్యాయం చేకూరేల అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.పెండింగ్ కేసుల పరిష్కారానికి చొరువ చూపించి వాటి సంఖ్యను తగ్గించేలా కృషి చేయాలని అన్నారు. కోర్టులలో న్యాయముర్తులతో చర్చించి కేసుల పురొగతి విచారణ విషయాలలో అధికారులంతా చురుకుగా పని చేయాలని అన్నారు. చట్టా వ్యతిరేక కార్యక్రమాలు అయిన గంజాయి గుండుంబా,పెకాట పిడిఎస్ రైస్ నకిలి విత్తనాలు అక్రమ ఇసుక రవాణ వంటి వాటిపై ప్రత్యేక నిఘ ఉంచి దాడులు నిర్వహించాలని అన్నారు.విజువల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతి రోజు వాహనాలు తనీఖిలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి చంద్రయ్య, డిఎస్పిలు నాగేంద్ర చారి,రవికుమార్, సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

# దళిత బంధు కాదు అధికారుల బంధు

## - దళితబంధుపై అధికారుల తీరుపై మండిపడ్డ ఎంపిపి

## - ఈడీ, ఎంపిడీవో, క్లస్టర్ ఆఫీసర్‌ల కనుసన్నల్లోనే ఫైల్స్ కదలిక

## - దళితబంధు యునిట్లలో ఎన్ని యూనిట్లు రన్నింగ్‌లో ఉన్నాయి?

## - ఆంధ్రాకు వెళ్లిన దళితబంధు ట్రాక్టర్ల సంగతేంటి?

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని పైలట్ ప్రాజెక్ట్‌గా హుజురాబాద్ నియోజక వర్గంలోని దళితులకు అందిస్తే దీనిపై కొందరు అధికారుల చేతి వాటం ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే విధంగా తయారైందని, దీనిని దళితబంధు అనడం కంటే అధికారుల బంధు అంటే బాగుంటందని ఎంపిపి సరిగొమ్ముల పావని అన్నారు. దళితబంధు విషయంలో కొందరు అధికారులే దళారులుగా వ్యవహరిస్తున్నారని, అన్ని అర్హతలు ఉన్న వారి ఫైళ్ళను ప్రక్కన పెట్టడం మరీ విడ్డూరంగా ఉందని, ఈడీని కలిస్తే కాని ఆ ఫైల్స్ కదులుతున్నాయని ఆరోపించారు. ఒక మండల ఎంపిపిగా అన్ని విధాలుగా అర్హత కలిగిన తన దృష్టికి వచ్చిన కొందరి నిరుపేద దళితుల ఫైల్స్‌ను సైతం ప్రక్కన పెట్టారని ఆవేదనను వ్యక్తం చేశారు. దళితబంధు విషయంలో పంచాయితీ సెక్రటరీలు మొదలుకొని ఈడీ, ఎంపిడీవో, క్లస్టర్ ఆఫీసర్స్ ఒక నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకొని అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఒక ఎంపిపి అనే గౌరవంతో నాతో చెప్పుకుంటే పనులు జరుగుతాయనే నమ్మకంతో నా వద్దకు వచ్చిన కొంత మంది నిరుపేద దళితులకు కూడా నేను ఎలాంటి న్యాయం చేయలేక పోయానని బాధపడ్డారు. దళితబంధు యునిట్లలో ఎన్ని యూనిట్లు రన్నింగ్‌లో ఉన్నాయో సంబంధిత అధికారులు ఎప్పుడైనా గ్రౌండ్ వర్క్ చేశారా అని, అలాగే ఆంధ్రాకు వెళ్లిన దళితబంధు ట్రాక్టర్ల సంగతేంటని ప్రశ్నించారు? దళితులు ఆర్థికంగా ఎదగాలని ముఖ్యమంత్రి కేసిఆర్ దళితబంధు తీసుకొస్తే యూనిట్ల ఎంపిక మొదలుకొని, యూనిట్ వచ్చే వరకు మొత్తం అంతా అధికారుల ఇష్టానుసారంగానే జరిగాయని, రెండో విడత దళితబంధు పూర్తిగా అధికారుల కనుసన్నల్లోనే అమలు జరుగుతున్నాయని పలు ఆరోపణలు చేశారు. అన్ని అర్హత కలిగిన వారిని ప్రక్కన పెట్టి ఇటీవల 50 మంది సింగరేణి ఎంప్లాయిన్‌కి దళితబంధు ఇచ్చిన ఘనత అధికారులదని ఆరోపించారు. దళితబంధు విషయంలో ఇంకా లెక్కలేనన్ని తప్పిదాలు ఉన్నాయని, అవన్నీ మా దృష్టికి వచ్చాయని, కాని అధికార పార్టీలో ఉన్న మేము మా నాయకుడైన కేసిఆర్‌కు మచ్చతెచ్చే విధంగా వ్యవహరించకూడదనే సదుద్ధేశంతోనే మౌనంగా ఉండాల్సి వస్తుందని అన్నారు. కావున ఇప్పటికైనా కలెక్టర్, సంబంధిత అధికారులు నిజమైన అర్హులను గుర్తించి వారికి దళితబంధు యూనిట్‌లు అందేలా చూడాలని కోరుకుంటున్నారు.




# అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన జిఎం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె.అరుణ శ్రీని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్వి.సూర్య నారాయణ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్జీ 2 ఏరియా జనరల్ మెనేజర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పూల మొక్క అందించి పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆర్జీ 2 ఏరియా భూసేకరణ, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ తదితర విషయాలపై మాట్లాడారు. వారి వెంట సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, డిప్యూటీ మెనేజర్ ఎస్టేటల్స్ సురేష్‌బాబు ఉన్నారు.

